VISALANDHRA VIJAYAWADA PHONE No. 376

701559

విశాలాంధ్ర

* * * 4 పేజీలు 7 నయాపైసలు రిజిస్టర్డు నెం. 302 A

'విశాలాంధ్ర' చందా వివరాలు

	ఏజంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం	28.00	30.00
ఆరు మాసాలు	14 00	15 00
మూడు మాసాలు	7 00	7 75
ఒక మాసం	2 40	2 60

విజయవాడ] 4-11-1963 * సోమవారం [సంపుటి 13 సంచిక 218

బంజర్ల పంపకం, కూలీరేట్లు పెంపుదల కోసం తీవ్రాందోళన

ఉత్తర ప్రదేశ్ బెల్లం ఎగుమతులపై నిషేధం

లక్నో, నవంబరు 2

ఉత్తర ప్రదేశ్ నుండి బెల్లం ఇతర ప్రాంతాలకు ఎగుమతిచేయడాన్ని నిషేధించారు ప్రాంతీయ ఆహార కంట్రోలరు వర్మిటులతో మాత్రమే ఎగుమతులు జరగాలి

ఉత్తరప్రదేశ్‌నుండి ఈ నెలలో 9,400 టన్నులు మాత్రమే బెల్లం ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేయడాన్ని కేంద్ర ప్రభుత్వం ఆంగీకరించింది ఈ మొత్తాన్ని రైలు మార్గాన మాత్రమే తీసుకొనిపోవాలి రోడ్డు మార్గాన తీసుకొనిపోవడానికి వీలులేదు

దిగుమతి చేసుకొనే రాష్ట్రాలు వ్యాపారస్థులకు లైసెన్సులు ఇస్తారు.

భారతదేశంలో మొదటి ఎ. సి. ఎలక్ట్రిక్ రైలు ఇంజను

న్యూఢిల్లీ, నవంబరు 2

భారతదేశంలో తయారయిన మొట్టమొదట ఎ.సి ఎలక్ట్రిక్ రైలుఇంజనులకు చిత్తరంజన్ వద్ద నవంబరు 16 వ తేదీన ప్రధాన మంత్రి నెహ్రూ ప్రారంభోత్సవం చేస్తారు

చిత్తరంజన్ రైలు ఇంజనుల కర్మాగారంలో ఇప్పుడు సంవత్సరం ఒకటికి 188 అవికి రైలు ఇంజనులు తయారవుతున్నాయి. ప్రస్తుత ప్రణాళికాంతానికినెలఒకటికి అరుచొప్పున ఎ సి. ఎలక్ట్రిక్ రైలు ఇంజనులను తయారు చేయాలనే పథకాలు వున్నాయి

ఈ కర్మాగారంలో ఇంతకు ముందు 21 డి సి. ఎలక్ట్రిక్ రైలు ఇంజనులు తయారయ్యాయి.

ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సభలో శ్రీ బాపనయ్య అధ్యక్షోపన్యాసం

అదునున ఎరువుల పంపకం సమస్యలు

మద్రాసులో రాష్ట్ర ప్రభుత్వోద్యోగులసమావేశం

మద్రాసు, నవంబరు 2

ఎరువుల వినిమయ లక్ష్యాలను సాధించేందుకు, అవసరానికి తగ్గట్లు సరఫరా చేసేందుకు తీసుకోవలసిన చర్యలను గురించి చర్చించేందుకు భారత ప్రభుత్వం, ఆంధ్ర మద్రాసు మైసూరు, కేరళ రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులు నిన్న, నేడు ఇక్కడసమావేశమయ్యారు

వ్యవసాయ శాఖల కార్యదర్శులు, డైరెక్టర్లు, రాష్ట్ర సహకార సంఘాల రిజిస్ట్రారులు సమావేశానికి హాజరయ్యారు కేంద్ర ప్రభుత్వ ఆహార, వ్యవసాయశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ ఐ. జె. నాయుడు అధ్యక్షత వహించారు

ఎరువులువేసే అదను రాకపూర్వమే చిల్లర దుకాణాలలో ఎరువులను నిలవచేసి, సమయానికి తిరిగి ఎరువులను అందించుతూ వుంటే అమ్మకాలు, తద్వారా పంటలు పెరుగుతాయని అన్నారు.

500 కిలోమీటర్లువరకు ఉచితరవాణా ఏర్పాటుచేస్తూ కేంద్ర ప్రభుత్వం తమధ్య ఒక సౌకర్యం కలిగించింది సీజనుతరువాత జరిగే కొనుగోలుపై అమ్మోనియంసల్ఫేటు టన్ను 18 రు 2 50 రిబేటు, రాష్ట్రప్రభుత్వాలు యూరియా టన్ను 18 4 00 అ రిబేటు ఇస్తున్నది ఈ సౌకర్యాలను వినియోగించుకొని మారుమూల ప్రాంతాలలోకూడా ఆధునిక యెరువులు అందించే ఏర్పాటులు చేయవచ్చును. ఇప్పుడు యెదురవుతున్న కొన్ని ఇబ్బందులను తొలగించుకొనే ప్రయత్నాలుజరుగుతున్నాయి.

ఇంకా జైళ్ళలో ఉన్న డిటెన్యూలను విడుదల చేయాలని తీర్మానం

చీరాల, నవంబరు 3

బంజర్ల పంపకంకోసం, కూలీల, పాలేర్ల వేతనాల పెంపుదల కోసం రాష్ట్రవ్యాపిత పోరాటాలను ప్రారంభించడానికి సంసిద్ధం కావాలని నిన్న ఇక్కడ ఆంధ్రప్రదేశ్ సప్తమ వ్యవసాయ కార్మిక మహాసభకు అధ్యక్షత వహించుతూ శ్రీ గుంటూరు బాపనయ్యగారు ఉద్బోధించారు.

మహాసభ నిన్న ఇక్కడ ప్రారంభమైంది హాజరైన సంఘాధ్యక్షులు శ్రీ దోనే మోషే వందలాది ప్రతినిధులకు, అతిథులకు స్వాగతంఇస్తూ ఇటీవల వర్షాల్లో బాపట్లప్రాంతాలు చాలా నష్టపడిందనీ, సంతృప్తికరంగా ఏర్పాట్లు చేయలేకపోయామని అన్నారు. ఈ జిల్లాలో బంజర్లపంపకం జరగకపోవడమేకాక పేదల సాగులోఉన్న బంజర్లను భూస్వాములకు



కట్టబెట్టడం, కూలీరేట్లుతక్కువై అధికధరలతో సతమతమవుతున్న కార్మికులకు తక్కువ జీతాలతో పని చేస్తున్న పాలేర్లకు కూలీరేట్లు, వేతనాలు పెంచుటకు ఈ మహాసభ చక్కని మార్గాలను సూచిస్తుందని ఆశిస్తున్నట్లు తెలియజేశారు.

సభకు అధ్యక్షత వహించిన శ్రీ గుంటూరు బాపనయ్యగారు ప్రసంగిస్తూ కొన్నేళ్ళుగా మనం యిచ్చిన వినాదాలు బంజర్ల పంపకం, కూలీ రేట్ల పెంపకం కోసం పోరాడటాలకు ఇప్పుడు సిద్ధపడాలన్నారు.

ఇప్పటికి గుంటూరు జిల్లాలో నాల్గయిదు మహాసభలు జరిగాయనీ, ఇందుకు ఈ జిల్లా వారికి అభినందనలని అన్నారు. ఇంకా ఇలా అన్నారు

గత కొన్నియేళ్ళుగా మనం అనేక తీర్మానాలు చేశాం. దున్నేవానికే భూమి యివ్వాలనీ, పేదవారికి బంజర్లు పంచాలనీ, కూలీరేట్లు పెంచాలనీ, పాలేళ్ళ జీతాలు పెంచాలని ఆందోళనచేస్తూ కృషిచేశాం వ్యవసాయ కార్మికులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని కూడా కోరాం

ఈ నినాదాల వెనుక గ్రామీణ పేదలను సమీకరించాము. కాని తమధ్య కాలంలో వీటిని సాధించుకో లేకపోయి ఇంకా ఇవే తీర్మానాలను జేస్తున్నాం. తమధ్య వచ్చిన

(మిగతా 3 వ పేజీలో)

జంట నగరాల్లో మున్సిపల్ ఓటర్ల పట్టికల ప్రకటన

హైద్రాబాద్, నవంబరు 3

1964 లో జరిగే మున్సిపల్ ఎన్నికల సందర్భంగా, హైద్రాబాద్‌లో 68 నియోజక వర్గాలలోనూ, సికింద్రాబాద్‌లోని 24 నియోజక వర్గాలలోనూ ఓటర్ల పట్టికల పునఃపరిశీలన కార్యక్రమాన్ని, యీ సంవత్సరం మార్చి 31 తేదీ వరకు పూర్తిచేశారు.

సరిహద్దుదిన యీ జాబితాలలో తమపేర్లు నమోదైనదీ, లేనిదీ చూచుకొనేటందుకువాటిని జంట నగరాలలోని వివిధ మున్సిపల్ వార్డు కార్యాలయాలలోనూ, తూర్పు పశ్చిమ హైద్రాబాద్ తహసీలు ఆఫీసుల్లోనూ అక్టోబరు 29 వ తేదీ నుండి ప్రదర్శిస్తున్నారు.

ఈ పట్టికలలో నమోదయిన పేర్ల గురించి అభ్యంతరాలు తెలియజేయడానికి, నవంబర్ 18 వ తేదీ వరకు అవకాశం వుంది.

జంట నగరాల కార్పొరేషన్‌కు ప్రతి నాలుగేండ్లకు ఎన్నికలు జరుగుతవి. 94 గుడుసభ్యులున్న ప్రస్తుత కార్పొరేషన్ పదవీ పరిమితి వచ్చే సంవత్సరం మధ్యభాగంలో ముగుస్తుంది

కింగ్స్‌హాల్ హకీంపూర్ స్టేషన్ల మధ్య, దక్షిణ రైల్వేలో ఒక గూడ్సుబండి పట్టాలు తప్పింది.

కామరాజ్ పథకానికి ఎ.ఐ.సి.సి. ఆమోదం

కాంగ్రెస్‌లో అతివాద, మితవాదవర్గాలున్నాయని అన్నందుకు శ్రీ మురార్జీదేశాయి విచారం

జయపూర్, నవంబర్ 3

నేడిక్కడ జరిగిన అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సమావేశం కామరాజ్ పథకానికి, దానిని అమలు పరచిన విధానానికి తన ఆమోదాన్ని తెలియ జేసింది. ఈ పథకంపై శ్రీ మొరార్జీదేశాయి చర్చను ప్రారంభించారు

అఖిలభారత కాంగ్రెస్ కమిటీ సమావేశం నేటి ఉదయం ఇక్కడ ప్రారంభమైంది కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య ప్రధాని నెహ్రూ, ఇతర నాయకులు వేదికపై ఆసీనులయ్యారు. 'వందే మాతరం' గేయంతో సమావేశం ప్రారంభమైంది. సభాభవనంముందు మహాత్మాగాంధీ పెద్ద చిత్రపటాన్ని అలంకరించారు రాజస్థాన్ వ్యవసాయం గురించిన చిత్రపటాలతో సభా వేదికను అలంకరించారు

ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీహరదేవజోషీ ప్రతినిధులకు స్వాగతం యిచ్చారు కామరాజ్ పథకం కాంగ్రెస్ సంస్థను, దేశాన్ని బలపరుస్తుందని అన్నారు.

ఆ తరువాత జయనారాయణవ్యాస్, బాబా కరణ్‌సింగ్, డాక్టర్ కిష్లూ అల్లూరి సత్యనారాయణరాజు తదితరుల మృతికి సంతాపం వెలిబుచ్చుతూ తీర్మానాలను సమావేశంవారు ఆమోదించారు.

ఈ సమావేశంలో కామరాజ్ పథకాన్ని అమలుజరపడం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలను సాధించడం ఈ రెండింటి గురించి చర్చలు జరుగుతాయని అన్నారు.

కాంగ్రెస్, నిబంధనావళికి సవరణలను తయారుచేసే విషయం భువనేశ్వర్ సభకు వాయిదా వేసినట్లు తెలియజేశారు. కామరాజ్ పథకం గురించి మాట్లాడుతూ కేంద్రంలోను రాష్ట్రాలలోను మంత్రులందరూ రాజీనామా యివ్వడంద్వారా కాంగ్రెస్ వాదులకు పదవీ వ్యామోహం లేదని నిరూపితమైందన్నారు ప్రజాస్వామ్యం, సోషలిజం పరస్పర విరుద్ధ విషయాలు కాదని కాంగ్రెస్ రుజువుపరచదలచుకుందన్నారు. భారతదేశం అనుసరించుతున్న తాటస్థ్య విధానం ప్రపంచ యుద్ధ నివారణకు తోడ్పడిందన్నారు. ఈవిధానం అణ్వస్త్రపరీక్షల పాక్షిక నిషేధానికికూడా దోహదం చేసిందనీ సంపూర్ణ నిరాయుధీకరణ భవిష్యత్తు సాధ్యం కావచ్చునని అన్నారు.

ఆనధికార తీర్మానాలను భువనేశ్వర్ సమావేశానికి వాయిదా వేయాలని శ్రీ సంజీవయ్య సూచించగా శ్రీ ఎస్. ఎస్. మిశ్రా అనమ్మతి తెలియజేశారు

కామరాజ్ పథకం గురించి కార్యవర్గం తయారు చేసిన తీర్మానంపై శ్రీ మురార్జీ చర్చను ప్రారంభించారు.

కామరాజ్ పథకంలో కొత్త ఏమీ లేదనీ ముఖ్య పార్టీ కార్యకర్తలు పార్టీ ఎన్నికే తమ పూర్తికాలాన్ని వినియోగించాలన్న అభిప్రాయం రాయపూర్ కాంగ్రెసులోనే వచ్చిందనీ, ఆ తరువాత శ్రీ విజయానంద పట్నాయక్ సూచించారనీ, తమనాడు దీనిని అమలు జరపాలని భావించడానికి కారణం సంస్థలో గ్రూపు తత్వాలు, కలహాలు ఎక్కువై పోవడమేననీ ఎదవును అంటిపెట్టుకునే తత్వం కూడా కొందరు వ్యక్తులకు గాఢంగా ఉన్నదనీ అన్నారు కామరాజ్ పథకం యింతవరకు అమలు జరిగిన తీరునుబట్టి తమపథకంపై వచ్చిన విమర్శలకు ఆధారమేమీ లేదని దుజాయైనదన్నారు.

కాంగ్రెస్ సంస్థలో అతివాద, మితవాద పక్షాలున్నాయనీ, అందుకే కామరాజ్ పథకం ఆవిర్భవించిందనీ కాంగ్రెసులో కొందరు, కాంగ్రెసు వెలుపలవారు అంటున్నారనీ ప్రధాన మంత్రిని కూలదోయడానికి ఏదో కుట్రజరిగినట్లు కూడా చెబుతున్నారనీ, ఎవరైనా ఈ విధంగా అనుకుంటున్నట్లయితే అది చాలా మూర్ఖత్వమనీ అన్నారు కాంగ్రెస్ సంస్థలోకి ఎందరో వచ్చారు, ఎందరో పోతున్నారు, ఈ పరిణామం సాగిపోతూనే ఉంటుంది కాని సిద్ధాంతరూపం యథాప్రకారం ఉంటుంది, అతివాద మితవాద విభేదాలనగానె ఎత్తే వారిపై క్రమశిక్షణచర్యలు తీసుకోవాలి కామరాజ్ పథకం అమలుజరిగిన విధంచూసినప్పుడు తన తప్పులను తాను ఏ విధంగా దిద్దుకుంటూందో బోధపడుతుంది ఎన్నికలలో వరాజయం సంభవిస్తే కాంగ్రెస్ సంస్థ తన తప్పును చక్కదిద్దుకుంటుంది. అంతేకాని స్వేచ్ఛదంగా అధికారంనుండి వైదొలగాలనడం దేశంలో అరాజకత్వానికి గందరగోళానికి దారి తీస్తుంది కాంగ్రెస్‌తప్పితే దేశాన్ని సరిగావరిపాలించగలిగే పార్టీ ఏదీలేదు. సంస్థలో లోపాలను తొలగించడానికి ఇప్పటికే కాంగ్రెస్ అధిష్ఠాన వర్గం అనేక చర్యలను తీసుకుంది. లంచగొండితనం, అవినీతి పరిశీలనకు ఉపసంఘాన్ని నియమించింది. క్రమశిక్షణకు భిన్నంగా నడుస్తున్న వారిపై కూడా చర్య తీసుకోడానికి యోచిస్తున్నారు.

అధికార వ్యామోహం తగ్గించడానికి ఈ చర్యలు ఉపకరిస్తాయని అనుకుంటున్నాము ఏ ఒకరూ అయిదు - లేక పదేళ్ళ కంటె ఎక్కువ కాలం పదవులలో ఉండరాదని ఒక నిబంధనను ఏర్పరచాలని నా సూచన."

దక్షిణాఫ్రికాపై ఆంక్షలు విధించాలని భారత ప్రతినిధి ప్రసంగం

ఐ రా స, నవంబరు 1

నైరుతి ఆఫ్రికాపట్ల, దక్షిణ ఆఫ్రికా జాతి విధానాలను మార్చుకొనేలా సోదర సభ్యదేశాలు ముఖ్యంగా 'ఆగ్రరాజ్యాలు' రాజకీయ, ఆర్థిక ఆంక్షలను దృఢంగా అమలుపరచాలని బారాస ధర్మకర్తృత్వ సంఘంలో భారత ప్రతినిధి బ్రజేశ్‌చంద్రమిశ్రా విజ్ఞప్తి చేశారు

17 సంవత్సరాలుపాటు బారాస చర్చించి 65 తీర్మానాలు చేసినప్పటికీ నైరుతి ఆఫ్రికా సమస్య పరిష్కారం కాలేదని శ్రీ మిశ్రా అన్నారు.

ప్రజాస్వామ్యం సోషలిజంపై తీర్మానం

కాంగ్రెస్ కార్యవర్గ ఆమోదం

జయపూర్, నవంబరు 3

"ప్రజాస్వామ్యం, సోషలిజం' గురించి కాంగ్రెస్‌కార్యవర్గం నేడు ఒకముసాయిదాతీర్మానాన్ని ఆమోదించింది ఈతీర్మానాన్ని ఎ.ఐ సి సి. ముందుంచుతాడు ఎ ఐ సి సి లో చర్చించిన తరువాత కాంగ్రెస్ వాదుల అభిప్రాయాల నేపథ్యకరణ నిమిత్తం సంపూర్ణంగా ప్రధాని నెహ్రూ తెలియజేశారు. ఈవిషయంపై భువనేశ్వరంలో జనవరిలో జరిగే కాంగ్రెస్ మహాసభ ఒక ప్రకటనను ఆమోదిస్తుంది. ఎ.ఐ సి.సి.లో శ్రీ గుల్జారీలాల్ నందా చర్చను ప్రారంభిస్తాడు. శ్రీ యు ఎన్. దేబర్ కూడా మాట్లాడుతాడు.

ప్రజాస్వామ్యం ప్రాతిపదికగా ప్రజాస్వామికసోషలిజం, మానవుని వ్యక్తిగౌరవం, సాంఘిక న్యాయాలపైన ఆధారపడి ఉంటుంది.

ఈ ముసాయిదా తీర్మానంలో ఇంకా ఇలా ఉంది.

సోషలిస్టు సమాజం ఏర్పడాలంటే దారిద్ర్యాన్ని ముందు నిర్మూలించాలి. ఇందుకు పారిశ్రామిక వ్యవసాయ ఉత్పత్తులుపెంపకం అవసరం మనఆర్థికవిధానంచాలామందికొడిగా నడవడానికి కారణం మన జనసంపదను సహజసంపదను పూర్తిగా వినియోగించుకోలేక పోవడమే. అందుచేతనే శాస్త్రీయ విజ్ఞానం, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోలేక పోయాం.

ప్రతి వ్యక్తికి కనీస జీవితావసరాలు లభ్యమయ్యేటట్టు చేయడం చాలా అవసరం. అయిదవ పంచవర్ష ప్రణాళిక అందుకు ఈ లక్ష్యం నెరవేరేటట్లు చూడాలి. లేనిపక్షంలో ప్రణాళిక లంటే సామాన్య మానవునికి అర్థం ఏమీ ఉండదు ప్రస్తుత సమాజంలో ఉండే అంతరాలను తొలగించడానికి ఇది కూడా ఒక సాధనం అవుతుంది."

ప్రభుత్వ పారిశ్రామిక విధాన తీర్మానాన్ని ఈ ముసాయిదా పునరుద్ఘాటించింది. వర్తకంలో, పెద్ద పరిశ్రమలలో ప్రభుత్వరంగం క్రమంగా అభివృద్ధి చెందాలి ముఖ్యంగా భారీపరిశ్రమలలో జీవితావసర వస్తువుల వర్తకంలో ప్రభుత్వ యాజమాన్యం వృద్ధి చెందాలి పరిశ్రమల యాజమాన్యంలో కార్మికులకు గణనీయంగా భాగస్వామ్యం ఉండాలి. దీనిని క్రమంగా అభివృద్ధిచేయాలి.

భూదానోద్యమ వైఫల్యం

గ్రామీణ ఆర్థిక పరిస్థితిని అది మార్చలేదని శ్రీ శ్రీమన్నారాయణప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 2

భూమిలేని వ్యవసాయ కార్మికుల ఎరిస్థితులు ఇంకా ఆందోళన కరంగానే వున్నాయి ఎంతాయతీలు, సహకార సంఘాలు, సత్వర ఆర్థికాభివృద్ధి లక్ష్యాలను సాధించలేక పోయాయని ప్రణాళికా సంఘ సభ్యుడు శ్రీమన్నారాయణ నేడిక్కడ అన్నారు

గ్రామదానం ఇవ్వబడ్డ గ్రామాలు, భూదాన, పోలాం అభివృద్ధికి సంబంధించిన ఒక సమావేశంలో ఆయన ప్రసంగించారు. గ్రామదాన ఉద్యమం భారతీయ గ్రామాల ఆర్థిక, సాంఘిక వ్యవస్థలో స్పష్టమయిన ప్రభావాన్ని సమీకరించలేకపోయిందని ఆయన అంగీకరించారు గ్రామదానఉద్యమంలోనిఅవకాశాలనుఅర్థంచేసుకొనడానికితగినంతసమయంలభించిందని అధిక ఉత్పత్తికి, ఉద్యోగవసతికి ఉద్యమాన్ని సమీకృతం చేసుకోవలసిన అవసరమున్నదని ఆయన అన్నారు.

జయప్రకాశ్‌నారాయణ ప్రసంగం

రెండు రోజులు జరిగిన ఈ సమావేశాన్ని ప్రణాళికా సంఘం ఏర్పాటు చేసింది.

శ్రీ జయప్రకాశ్ నారాయణ తన అనుభవాలనుగురించి మాట్లాడుతూ కొన్నిప్రాంతాలలో వినోభాభావే, ఆతని అనుచరుల కృషిని అర్థం చేసుకోలేకపోతున్నానని అన్నారు, గ్రామదాన ఉద్యమానికి ఎంతో అవసరమైన పరవతనగైరా సౌకర్యాలు సమకూరలేదు.

సమావేశంలో ప్రణాళికా సంఘం ఒక పత్రం ఎంచిపెట్టింది. ఆ పత్రంలో ఈ క్రింది వివరాలున్నాయి కృతియప్రణాళిక మొదటి 3 సంవత్సరాలలో 20వేల భూమిలేని వ్యవసాయ కూలీలకుమాత్రమే భూములు చూపించారు కేంద్రప్రభుత్వ పథకాలు కొన్ని అమలుజరిగితే మరొక 88 వేలమందికి భూమి దొరుకుతుంది బాలా రాష్ట్రాలలో ఈ పథకం అమలు జరగడంలేదు

కృతీయ ప్రణాళికలో 7 లక్షల భూమిలేని కుటుంబాలకు 50 లక్షల యకరాల భూమిపై హక్కు కలిగించాలని ఉద్దేశించారు అభివృద్ధి మందకొడితనంగా జరుగుతున్నందుకు గల కారణాలలో 13 రాష్ట్రాలకు పథకాలు మంజూరు చేస్తే 8 రాష్ట్రాలు మాత్రమే అమలు జరపడం ఒకటి.

వ్యవసాయ ఉత్పత్తును పెంచడంలోను, గ్రామీణ నిరుద్యోగాన్ని తొలగించడంలోను ఫలితాలు అనుకున్నట్లుచేసిన శ్రీమన్నారాయణ తెలియజేశారు.

సోవియట్ రోదసీ యాత్రికుల పరిణయం

మాస్కో, నవంబరు 3

ప్రపంచ ప్రప్రథమరోదసీ యాత్రికురాలు వాలెంటినా టెరిష్కోవా, రోదసీ యాత్రికుడు ఆండియన్ నికొలయెవ్, నేడుభారతకాలమానం ప్రకారం మధ్యాహ్నం 1½ గంటలకు మాస్కోలో వివాహం చేసుకొన్నారు.

విజయవాడలో వాలెంటినా, బైకోవ్‌స్కీల కార్యక్రమం

విజయవాడ, నవంబరు 3

సోవియట్ గగన విహారులు వాలెంటినా టెరిష్కోవా. వాలెరీ బైకోవ్‌స్కీలు ఈ నెల 16 వ తేదీ ఉదయం విజయవాడ వచ్చి మరునాటి ఉదయంవరకు ఉంటారు వాలెంటినా టెరిష్కోవా రోదసీ యాత్ర చేసిన తొలి మహిళ అన్న విషయం పాఠకులకు తెలిసినదే

విజయవాడలో వారి కార్యక్రమం గురించి కృష్ణాజిల్లా కలెక్టరు ఈ దిగువ ప్రకటన చెప్తున్నారు:

16 వ తేదీ ఉదయం పదిగంటలకు వారు, సబరమతి ఎక్స్‌ప్రెసుండి ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయం చేరుకుంటారు. 17 వ తేదీ ఉదయం తొమ్మిదిగంటలకు వారు ఒరిస్సారాష్ట్ర ముఖ్యపట్టణం భువనేశ్వర్ వెళ్తారు.

భారతదేశంలో సోవియట్ రాయబారి అలెగ్జాండ్రవిక్ బెనిడిక్టొవ్, ఆయనధర్మపత్నిసోవియట్ రాయబార కార్యాలయానికి చెందిన ఇద్దరు అధికారులు, ఇద్దరు దూతలు భారత ప్రభుత్వ సంధానకర్తలు ఈరోదసీ విహారులు వెంట ఎల్కతిస్తున్నారు.

కార్యక్రమం

16 వ తేదీ ఉదయం పదింటంకు గన్నవరం విమానాశ్రయానికి రాక.

సాయంత్రం 3½ కు విజయవాడలోని ప్రభుత్వ అతిథి గృహంలో పత్రికా గోష్ఠి

అయిదు గంటలకు మునిసిపల్ ఆఫీసులో పౌర సన్మానం.

ఆరుగంటలకు కనకదుర్గ ఆలయసందర్శన రాత్రి ఏడు గంటలకుమంది ఎనిమిది గంటల వరకు శ్రీ వేదాంతం సత్యనారాయణగారి కూచిపూడి నృత్య ప్రదర్శనం.

17 వ తేదీ ఉదయం తొమ్మిది గంటలకు ప్రత్యేకవిమానంలో భువనేశ్వర్‌కు ప్రయాణం

సీపా పర్యటించిన ఆర్థరు సభ్యులుగల పార్లమెంటరీ ప్రతినిధివర్గం అక్కడ జరుగుతున్న సరిహద్దు రోడ్ల నిర్మాణంపట్ల సంతృప్తి వెలిబుచ్చాయి.

పరిశ్రమలు, వాణిజ్యంలో కీలకమైన రంగాలను సమాజపరం చేయాలి

ఎ. ఐ. సి. సి. లో శ్రీ కె. డి. మాలవీయ ముసాయిదా తీర్మానం

జయపూర్, నవంబరు 3

భారతదేశంలో సంపద ఏదో కొద్దిమంది చేతులలో పోగుపడి, ఆర్థికాభివృద్ధి రేటు మందకొడిగా తయారవుతూందనీ, అందుచేత పరిశ్రమలలోను, వర్తకంలోను, కీలకమైన రంగాలను సమాజపరం చేయాలనీ, గనులు, ఇంధనాల శాఖ మాజీమంత్రి శ్రీ కే డి మాలవీయ ఎ. ఏ. సి. సి కి ఒక ముసాయిదా తీర్మానాన్ని అందజేశారు.

సోషలిజాన్ని నిర్వచిస్తూన్నఈ ముసాయిదా తీర్మానాన్ని ఈవేళ రాత్రి కాంగ్రెస్ కార్యవర్గం పరిశీలించవచ్చు. ముసాయిదా తీర్మానంలో ఈ విధంగా ఉంది

"దేశంలో విస్తృతమవుతున్న కీలక పరిశ్రమలను సమాజపరంగా ఉండటం, వాటిపై సమాజంయొక్క ఆధిపత్యాన్ని నెలకొల్పడం, అదేసమయంలో ప్రైవేటురంగంలో సహకార రంగంలో వివిధరకాల ఉత్పత్తిదారులకు ప్రోత్సాహం యివ్వడం అవసరం

ప్రభుత్వం ఆహారధాన్యాల వ్యాపారాన్ని, ఇతర జీవితావసర వస్తువుల వ్యాపారాన్ని తప్పక చేబట్టాలి. వ్యవసాయ ఉత్పత్తులకు ప్రాధాన్యతయివ్వాలి, దున్నేవానిదేభూమి అని పునరుద్ఘాటించాలి '

తన తీర్మానంలో ప్రధానాంశాలను అంగీకరించినట్లయితే ఎ ఐ సి సి లో తన తీర్మానాన్ని ప్రతిపాదించబోనని శ్రీ మాలవీయ తెలియజేసినట్లు భావించబడుతూంది,

శ్రీ మాలవీయ తీర్మానంలో ఇంకా ఈ క్రింది అంశాలున్నాయి: అనేకవినతులుగర్భితమై ఉన్న పరిణామాలు దేశంలోఏర్పడుతున్నాయి. ఆర్థికాభివృద్ధి రేటు మందకొడిగా ఉంది అనుకున్న లక్ష్యాలకు చాలా వెనుకబడి ఉంటూంది. సంపద కొద్దిమంది చేతులలో పోగుపడుతూంది

ప్రభుత్వశాఖలు నిర్వీర్యంగా తయారవుతున్నాయి లంచగొండితనం ఎక్కువ అవుతూంది.

ఇటువంటి పరిస్థితులలో సోషలిస్టు సమాజాన్ని నిర్మిస్తానంటే కాంగ్రెస్ వాగ్దానాన్ని దిగజార్చుతానికి, తడుపు ఎవాలు చేయడానికి కూడా ప్రయత్నాలు జరుగుతున్నాయి. కాంగ్రెస్‌పార్టీ ఎట్టి సిద్ధాంతీకరణలు చేయకూడదనే దోరణితో ఈ వాదనలు చేస్తున్నారు

రక్షణశాఖ వ్యయం హెచ్చించాలనీ, రక్షణ విషయంలో ఇతర దేశాలమీద ఆధారపడి ఉండే స్థితిని తొలగించాలనీ, భారతదేశాన్ని నిజంగా, నిష్పాక్షికంగా తటస్థ దేశంగా చేయాలని శ్రీ మాలవీయ తన తీర్మానంలో కోరారు

విస్తరించుచున్న ప్రభుత్వ రంగంలోని వాస్తవాల నిర్వహణకు అనుగుణ్యంగాప్రభుత్వ యంత్రాంగాన్ని ఉద్యోగులను మేనేజర్లను తయారు చేయాలని కోరారు.

'జాతి సౌష్ఠవం కాంగ్రెస్ బాధ్యత'

ఏ. ఐ. సి. సి. కి శ్రీ పట్నాయక్ లేఖ

జైపూర్ నవంబరు 3

దేశంలో ఆరోగ్యకరమైన ప్రతిపక్షపార్టీ వుండటం అవసరమే అయినా, కాంగ్రెస్‌పార్టీ చిన్నాభిన్నమై, పరస్పరం పదవులకోసం కీచులాడుకొనే గ్రూపులక్రింద చీలిపోతే, దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ అభివృద్ధి కుంటుబడడం తప్పనిసరికాగలదని ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రి శ్రీ విజయానందపట్నాయక్ అఖిలభారత కాంగ్రెస్ కమిటీకి వ్రాసిన ఒక లేఖలో పేర్కొన్నారు

కామరాజ్ పథకం అమలుజరిగే రెండవ దశలో యీ విషయాన్ని దృష్టిలో వుంచుకోవాలని ఆయన కోరారు

పంజాబుతో కాంగ్రెస్ తిరుగుబాటు దార్ల రాజీనామా

చండీఘర్, నవంబరు 1

రాష్ట్ర ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్‌సింగ్ కైరాన్‌పట్ల ఆధిపత్యధోరణి అనుసరిస్తున్న పక్షపాత వైఖరికి నిరసనగా కొలదిరోజులలో మూకుమ్మడిగా కాంగ్రెస్‌సభ్యత్వానికి రాజీనామా ఇవ్వడానికి తిరుగుబాటు కాంగ్రెస్ వాదులంతా నేడిక్కడ నిర్ణయించుకొన్నారు

అల్లాబాద్ విశ్వవిద్యాలయం పునః ప్రారంభం

అల్లాబాద్, నవంబరు 2

నెల్రైంబరు 27 న విద్యార్థులకు, విశ్వవిద్యాలయ అధికారులకు మధ్య వచ్చిన ఘర్షణలు ఎలితంగా మూసివేసిన అల్లాబాద్ విశ్వవిద్యాలయాన్ని నేడు మళ్ళా తెరచారు.

దక్షిణ వియత్నాం ఘటనలపై అమెరికా మంతనాలు

వాషింగ్టన్ నవంబరు 3

దక్షిణవియత్నామ్‌లో గోడిన్‌దియమ్ ప్రభుత్వాన్ని కూలద్రోసి ఏర్పడిన సైనిక తిరుగుబాటుదారుల ప్రభుత్వాన్ని గుర్తించడం గురించీ, అక్కడ జాతీయ విముక్తి సేనలపై పోరాటం కొనసాగించడం గురించీ, చర్చించేందుకు అమెరికా అధ్యక్షుడు కెన్నెడీ నిన్న తన సైనిక, సివిల్ సలహాదారుల సమావేశం జరిపారు.

గోడిన్‌దియం, అతనిసోదరుడు గోడిన్‌నుల మరణంగురించి గత రాత్రి పదిగంటలవరకూ అమెరికా ప్రభుత్వానికి ధృవీకరణ అందలేదు వారిద్దరూ చనిపోయారన్న వార్తనిజమేకావచ్చునని అమెరికా అధికారవర్గాల వారంటున్నారు.

రేడియో విలేకరి వార్త

ఇది ఇలా ఉండగా గోడిన్ దియమ్, గోడిన్‌నూ విడ్డరి శవాలనూ తాను స్వయంగా చూచానని ఒక అమెరికా రేడియోసంస్థ విలేకరి గతరాత్రి తెలిపారు. తన ఫోటోగ్రాఫర్లు ఆ రెండు శవాల ఫోటోలుకూడా తీశారనీ, అలా చేయగలిగింది ఇప్పటికే వారొక్కరే అనీ, ఆ రేడియో సంస్థ తెలిపింది గోడిన్‌దియమ్, గోడిన్‌నూల శవాలను సైగాన్‌నుండి మరొక చోటికి తరలించారని కూడా ఆ రేడియో సంస్థ ప్రసారం చేసింది.

దక్షిణ వియత్నామ్‌లోని కొత్త ప్రభుత్వంలోని వారి పేరులను అమెరికా రాయబారి ఇంకా నంచేదేరీ, ప్రభుత్వంలో ఎటువంటివారున్నారో నిర్ధారణ అయిన మీదట గాని ఈ ప్రభుత్వాన్ని గుర్తించడం గురించి నిర్ణయం జరుగదని వాషింగ్టన్‌లోని అధికారవర్గాలవారంటున్నారు

దక్షిణ వియత్నామ్‌లో నిషేధాజ్ఞలు

దక్షిణ వియత్నామ్‌లో ఏర్పడిన కొత్త ప్రభుత్వం దేశంలో అల్పకాల ప్రదర్శనలనూ, ఆరుగురుకన్నా ఎక్కువమంది సమావేశమవడాన్ని నిషేధిస్తూ ఉత్తరువులు జారీచేసిందని ఒక రేడియో ప్రకటన అందినట్లు సింగపూర్ వార్త.

దేశంలో ఇప్పుడేర్పడిన పరిస్థితిని ఉపయోగించుకోడానికి కమ్యూనిస్టులు ప్రయత్నిస్తున్నారని సైగాన్

విశాలాంధ్ర

కీలుబొమ్మల అధోగతి

మాతృదేశ క్షేమాన్ని, ప్రజా శ్రేయస్సును విడనాడి, సామ్రాజ్య వాదుల కీలుబొమ్మలుగా తయారైన ప్రజాశత్రువులకు దేశద్రోహులకు ప్రాప్తమయ్యే అధోగతే, దక్షిణ వియత్నాం అధ్యక్షుడు దీన్ దియమ్, అతడి సోదరుడు దీన్ నూలకు లభించింది

సైనిక తిరుగుబాటు జరిగి, అధ్యక్షుని అరెస్టుచేసి, పరిపాలనను హస్తగతం చేసుకున్నారని వార్తలు వచ్చాయి. దీన్ దియమ్, అతని సోదరుడూ తప్పించుకోడానికి ప్రయత్నించారనీ, కాని మరల తిరుగుబాటు దారులచేత చిక్కారనీ, గత్యంతరం లేక ఆత్మహత్య చేసుకున్నారనీ తెలుస్తోంది.

ఫ్రెంచి సామ్రాజ్య వాదుల బానిసత్వాన్నుంచి విముక్తి కోరకు వియత్నాం జాతీయోద్యమం జీవన్మరణ పోరాటంజరుగుతున్నసమయంలో దీన్ సోదరులు పాల్గొనలేదు. దియమ్ బెల్జియంలోని కాథలిక్ చర్చిలో తలదాచుకున్నాడు. "దీన్ వియన్ హూ" యుద్ధరంగంలో ఫ్రెంచి సైన్యాలు ఘోరపరాజయంపొందాక స్వదేశానికి తిరిగి వచ్చాడు. అమెరికన్ సామ్రాజ్యవాదుల ఆర్థిక, ఆయుధ మద్దతుతో విద్రోహ ప్రభుత్వాన్ని దీన్ దియమ్ ఏర్పరచాడు. దేశ విభజనానంతరం దక్షిణ వియత్నాంకు అధ్యక్షుడయ్యాడు. నాటినుంచి మొన్నటివరకు అమెరికా ఆర్థికస్తోమతు, ప్రత్యక్ష సైనిక మద్దతు పల్లనే నిరంకుశత్వంగా ప్రభుత్వాధికారాన్ని చెలాయించుతున్నాడు.

జాతీయ విముక్తి కొరకు పోరాడుతున్న గెరిల్లా పోరాటాన్ని అణచివేసేందుకు దియన్ ప్రభుత్వానికి అమెరికా విమాన దళాలను సప్లయి చేస్తోంది: రోజుకు ఇరవై లక్షల జాలర్లను-అనగా కోటి రూపాయలను-అమెరికన్ సామ్రాజ్యవాదులు ఖర్చు పెడుతున్నారని అమెరికా ప్రభుత్వ ప్రకటనలే తెలుపుతున్నాయి

ఇంత ఖర్చుపెట్టినా, అన్ని విధాల మద్దతు యిచ్చినా దీన్ దియమ్ ప్రభుత్వం అమెరికన్ యజమానులు ఆశించిన లక్ష్యాన్ని సాధించలేదు. వియత్నాం ప్రజా మోదాన్ని ఏమాత్రం సంపాదించలేదు అత్యధిక సంఖ్యాకులైన ప్రజలపై హింసాకాండను సాగించింది కాథలిక్ మత దురహంకారాన్ని ప్రదర్శించుతూ, బౌద్ధమతానికి చెందిన 70 శాతంగా వున్న మెజారిటీ ప్రజలను చిత్రవధల పాల్జేసింది. దీనికి తీవ్ర అసమ్మతిగా బౌద్ధ భిక్షువులు ఏడుగురు వరుసగా అగ్నిజ్వాలలకు ఆహుతై దియమ్ నిరంకుశత్వాన్ని ప్రపంచదృష్టికి తెచ్చారు. విద్యార్థులు ప్రదర్శనలు చేశారు.

ఆఫ్రికా, ఆసియా రాజ్యాలు దియమ్ దుండగాల విషయమై ఐక్యరాజ్యసమితిలో చర్చకు పెట్టారు. కోమన్ కాథలిక్ మత గురువైన పోప్ సైతం బౌద్ధులపై జరుగుతున్న దుండగాలను ఖండించారు.

ఈ విధంగా దియమ్ నియంతృత్వమంటే వియత్నాం ప్రజలకు కోత గలుగుటేగాక ప్రపంచ ప్రజలంతా ఏవగించుకోసాగారు అందుచేత తెరవెనుకనుంచి తాము సాగించిన నాటకం విఫలమయిందని అమెరికన్ సామ్రాజ్యవాదులు గుర్తించక తప్పలేదు. బౌద్ధులపై దాడిని ఉపసంహరించుకోమని దియమ్ ప్రభుత్వానికి నలహా ఇచ్చారు కాని మత దురహంకారమనే పునాదిలో దిగబడిన దీన్ సోదరులు వినిపించుకోకపోవడంలో వింత లేదు

వీమంటే వియత్నాం ప్రజల ఆమోదంతో గాని, శ్రేయస్సు దృష్టితోగాని దియమ్ ప్రభుత్వం గద్దె ఎక్కలేదు. మత విభేదాలను రెచ్చగొట్టి, జాతీయ విముక్తి పుద్యమాన్ని వీల్చాలనే ద్రోహబుద్ధితోనే అమెరికన్ సామ్రాజ్యవాదులు తమ కీలుబొమ్మలుగా వారిని గద్దె ఎక్కించారు. ఆ విధానం ఫలితంగానే అశేష జనసామాన్యంపై హింసాకాండ సాగించారు. ప్రజాకంటకులుగా తయారై ప్రపంచ ప్రజా స్వామ్య వాదులందరికీ కోత పుట్టించారు.

దియమ్ సలహాదారు, అతని సోదరుని భార్య దీన్ నూ సతి పోప్ సలహాలను భాతరు చేయకుండా దురహంకార ప్రకటనలు చేసింది 'వెన్నుపోటు పొడిచారని' అమెరికన్లపై ప్రత్యాకోపణలు చేసింది ఈ సంగతులు పత్రికలు చదివేవారందరికీ తెలిసినవే.

కీలుబొమ్మలుగా నిరుపయోగమయ్యారని చరిత్ర నిరూపించాకనే దీన్ సోదరులను వదల్చుకోడానికి అమెరికన్ సామ్రాజ్యవాదులు తిరిగి తెరవెనుక నాటకం ప్రారంభించారు. నూనతిని అమెరికాలో నంచారానికి పిలిపించి, ఉపన్యాసాలిప్పించుతున్నారు అమెరికన్ నగరాల్లో సైతం ప్రజాస్వామ్య వాదులైన విద్యార్థులు ఆమెపై కుళ్ళిపోయిన కోడిగుడ్లను, టొమాటాలను విసరి, తమ ఏవగింపును ప్రదర్శించారు.

దీన్ సోదరులను తొలగించి, ప్రభుత్వాధికారాన్ని హస్తగతం చేసుకున్న జనరల్ దువాంగ్ వాన్‌మిన్ "కమ్యూనిజం నిరోధమే తమ లక్ష్యమని" ప్రకటించాడు. ఇప్పటివరకు మాజీ అధ్యక్షునికి సైనిక సలహాదారుగా వున్న జనరల్ నాయక్ త్వానే మిలిటరీ తిరుగుబాటు జరిగిందంటేనూ, కమ్యూనిజం నిరోధమే లక్ష్యమని ప్రకటించాడంటేనూ ఇతడుకూడ కేవలం అమెరికన్ కీలుబొమ్మయేనని తేటతెల్లమవుతూంది.

జరే దుర్మార్గులైన దీన్ సోదరులు పతనమయినందుకు వియత్నాం ప్రజలూ, ప్రపంచ ప్రజా స్వామ్యవాదులు హర్షించుతారనడంలో సందేహంలేదు. కాని దక్షిణ వియత్నాం ప్రజల స్వయం నిర్ణయాధికారంతోగాక అమెరికా సామ్రాజ్యవాదుల సన్నాహాల ద్వారా అధికారానికి వచ్చిన వారెవరూ ప్రజా మోదాన్ని పొందజాలరు. దీన్ సోదరుల చరిత్ర పునరావృత మౌతున్నదనేసత్యాన్ని ప్రజాస్వామ్యవాదులు గుర్తించగలరు.

ప్రభుత్వ పరిశ్రమల పనివారి సదస్సు

ఏ. పి. టి. యు. సి. కార్యవర్గ నిర్ణయాలు

హైద్రాబాద్, నవంబరు 3

రాష్ట్రంలో ప్రభుత్వరంగంలోని విద్యుచ్ఛక్తి పి డబ్ల్యు డి, ప్రింటింగు, ఆరోగ్య వైద్య హైమేనిలాలలోని కార్మికసంఘాల సదస్సు జరిపించాలని అక్టోబరు 24, 25 తేదీలలో యిక్కడ సమావేశమైన ఏపీటియుసీ కార్యవర్గం నిర్ణయించింది. ఈపరిశ్రమలలోని యూనియన్ల గుర్తింపు, కార్మికులకు సంబంధించిన వివిధసమస్యలు యీ సదస్సులో చర్చింపబడుతవి నడస్సు జరిపించాలని అక్టోబరు 24, 25 తేదీలలో యిక్కడ సమావేశమైన ఏపీటియుసీ కార్యవర్గం నిర్ణయించింది. ఈపరిశ్రమలలోని యూనియన్ల గుర్తింపు, కార్మికులకు సంబంధించిన వివిధసమస్యలు యీ సదస్సులో చర్చింపబడుతవి

అమెరికా - చైనాల మధ్య సంబంధాలకై కృషి: పాకిస్తాన్ సంసిద్ధతను తెలియజేస్తూ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ ప్రకటన

న్యూయార్క్, నవంబరు 4

అమెరికాను, చైనా ప్రజా రిపబ్లిక్‌ను కలిపేటందుకు మంచి "బ్రోకరుగా", వ్యవహరించడానికి పాకిస్తాన్ సంసిద్ధతను అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ నేడు వెల్లడించారు.

చైనా, అమెరికాలు కలవడము, అందరి ప్రయోజనాలకు, (అమెరికా, చైనా, పాకిస్తాన్ లకు) అనుకూలంగా వుంటుందని అయూబ్‌ఖాన్ అన్నారు.

పాకిస్తాన్‌లో ఇంతకు ముందు తేపు రికార్డు చేయబడ్డ ఇంటర్వ్యూలో అయూబ్‌ఖాన్ భారత దేశంపైన, భారత నాయకులపైన విమర్శకాక్కడు. కాశ్మీర్‌పై తిరిగి ఘర్షణలు చెలరేగుతాయని సూచించాడు పాకిస్తాన్‌కు వచ్చిన మూడు నెలల నడుమ ఆయన ప్రాంతం కాశ్మీర్ కావడంవలన అన్నిటికన్నా బలంగా కాశ్మీర్ పాకిస్తాన్‌దేనని ఆయన కారణం చూపి వాదించారు

భారతదేశానికి బ్రిటన్-అమెరికాలు సైనిక సహాయం చేయడాన్ని అయూబ్‌ఖాన్ విమర్శించారు చైనాతో ఇప్పుడున్న శీతల యుద్ధం తగ్గిపోతే, భారతీయ నాయకులు చైనావారితో రాజీపడ్డానికి అవకాశాన్ని తొలివిడతగని ఆయన తెలియచేశారు భారతదేశం ఒక దుస్సాహసానికి పూనుకోవచ్చునని ఆ దుస్సాహసం పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా జరిపి పోయిన తన తరువు నిలబెట్టుకొనే ప్రయత్నం చేస్తుందని ఆయన అన్నారు.

కాశ్మీర్ సమస్యపై తిరిగి ఘర్షణలు చెలరేగే అవకాశాలున్నట్లు ఆయన ఒక బెదరింపు మాదిరి చేశారు అయితే ఇందుకు కారణం భారత ప్రధాని నెహ్రూపై ఆయన మోపారు

ఈ పరిస్థితులలో కాశ్మీర్ సమస్యకు పరిష్కారం మార్గాలేమిటని విలేకరి ప్రశ్నించుతూ మీరు బుద్ధిపూర్వకంగా యుద్ధానికి పూనుకొనవలగా అని అడిగారు

అయూబ్‌ఖాన్ ఇలా సమాధానమిచ్చారు:

'పోరాటాలను కొనితెచ్చు కొనేది, చుట్టూ వున్నవారిపై తగాదాలు పెట్టుకొనే మనిషి నెహ్రూ అనినేను అనుకొంటున్నాను, ఇది ఆయన దేశ దురదృష్టం. ఇక మేము ప్రక్కవాడు పొరుగువారం కావడం ఆయనతో వ్యవహరించక తప్పదు, ఇదిమా దురదృష్టం"

ప్రశ్న కాశ్మీర్ సమస్యపై పాయుధ సంఘర్షణతలపెట్టే అవకాశంలేదు అవునా కాదా

అయూబ్‌ఖాన్ - లేదు: అయితే రెండు సాయుధదళాలు ఎల్లప్పుడు ఒకదానికి ఒకటి యెదురుగా వుంటూ ఈ అవకాశాన్ని కలిగించుతున్నాయి. ఆయనకు ఎంబంధించినంతవరకు ఈ ఘర్షణకు పరిష్కారమంటూ ఆయనకక్కర లేదు ఈ తగాదా తెచ్చి నెహ్రూ నెత్తిన పెడుతున్నాడు '

అయూబ్‌ఖాన్ తాను నమ్మతగలవ్యక్తినని నెపోలియను, క్రామెవెల్ మార్లబోరో, జనరలు జనమంతోటరు తలెమంచిపొరపరిపాలకుడుగా తయారయానని చెప్పుతున్నారు.

తన స్థానాన్ని ఆక్రమించగల వ్యక్తికోసమని తాను చూస్తున్నానని, తూర్పు, పశ్చిమ పాకిస్తాన్‌లకు ఆమోద యోగ్యమైన వ్యక్తి దొరకడంలేదని అయూబ్‌ఖాన్ అన్నారు

నెహ్రూ 'నియంతి'

పాకిస్తాన్‌లో మిలటరీ తిరుగుబాటు జరిగి నప్పుడు ప్రధాన మంత్రి నెహ్రూ దానిని నగ్న సైనిక నియంతృత్వమన్న మాటను జ్ఞాపకం తెచ్చుకొని, నెహ్రూ కూడా భారతదేశంలో నియంతేనని అయూబ్‌ఖాన్ అన్నారు

నెహ్రూ "నియంతృత్వం ప్రజలంలోను, భారతదేశంలోను వ్యక్తిగతంగా ఆయనకున్న స్థానాన్ని బట్టేనని విలేకరి వేసిన అనేక ప్రశ్నలకు సమాధానంగా, చివరకు అయూబ్‌ఖాన్ అంగీకరించారు.

జాతీయాదాయం 2 శాతం పెరుగుదల

న్యూఢిల్లీ నవంబరు 2

భారత జాతీయ ఆదాయం 1961 - 62 తో పోల్చి చూస్తే 1962-63 1 శాతంలోపెరిగినట్లు ప్రాథమిక అంచనాలవలన వెల్లడి అవుతున్నది (1948-49 నాటి ధరలతో పోల్చి) 1961-1962 లో ఆదాయం రు 13,090 కోట్లు, 1962-63 లో ప్రాథమిక అంచనాల ప్రకారం ఆదాయం రు. 13 35 కోట్లకు పెరిగింది అంటే 2 శాతం అభివృద్ధి. ఈ అంచనాలను నికరంగా తేల్చుకోవలసి వుంటుంది ఈ సంవత్సరం వ్యవసాయ ఆదాయం పడిపోవడం వలన పెరుగుదలలో కొంత లోపం కనపడుతున్నది

ఐక్య అరబ్ రిపబ్లిక్ విదేశాంగ మంత్రితో భారత రాయబారి భేటీ

కైరో, నవంబర్ 2

తటస్థ రాజ్యాల రెండవ మహాసభకు అవసరమైన ఏర్పాట్ల విషయమై ఐక్యఅరబ్ రిపబ్లిక్‌లో భారతరాయబారి శ్రీ అజీమ్ హుసేన్ ఐక్యఅరబ్ రిపబ్లిక్ విదేశాంగ మంత్రి డా॥ మహమ్మద్ ఫౌజీతో నేడిక్కడ సమాలోచనలు జరిపారు

డా॥ ఫౌజీ ఈ వారాంతంలో కైరోకు తిరిగి రాబోయేముందు బరాసలో అనేక తటస్థ రాజ్యాల నాయకులతో చర్చలుజరిపారు.

వచ్చే సోమవారం న్యూఢిల్లీలో జరగనున్న పశ్చిమాసియా, ఆఫ్రికాలలోగల భారత రాయబారుల సమావేశంలో శ్రీ అజీమ్‌హుసేన్ పాల్గొనబోతున్నారు ఆ సందర్భంగా ఆయన తటస్థ రాజ్యాల మహాసభ ఏర్పాట్ల విషయంలో ఐక్యఅరబ్ రిపబ్లిక్ పక్షకాలను ప్రధాని నెహ్రూకు వివరిస్తారు.

ఐరాస పరిశీలకులతో భారత-పాకిస్తాన్ కమాండర్లసమావేశం

న్యూఢిల్లీ, నవంబరు 2

పూంచ్ ప్రాంతంలోగల భారత, పాకిస్తాన్ సైనిక దళాల కమాండర్లు, రేపు బరాస పరిశీలకులతో సమావేశం జరుపుతారని, విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి ఒకరు నేడిక్కడ చెప్పారు.

కాశ్మీరు విభజనకు భారత్‌పై ఒత్తిడి

తీవ్రమైన ఆందోళన వెలిబుచ్చుతూ భారత శాంతి మహాసభ తీర్మానం

అమృతసర్, నవంబరు 2

కాశ్మీరు విభజనకు, వాప్పుకోవాలనీ, లేదా పూర్తి లేదా పాక్షిక అంతర్జాతీయ కంట్రోలు కైనా అంగీకరించాలని భారత ప్రభుత్వంపై వొత్తున్న వొత్తిడులకు, బెదరింపులకు తన తీవ్రమైన ఆందోళనను వెలిబుచ్చుతూ ఇక్కడ జరుగుతున్న అఖిలభారత శాంతిమహాసభ నేడొక తీర్మానంచేసింది.

"కాశ్మీరును పూర్తిగా అమ్మివేయాలనే" ప్రతిపాదనలన్నింటికి మహాసభ తన వ్యతిరేకతను వెల్లడించింది. పైపెచ్చు అంతాచే "పరిష్కార మార్గాలు" భారతదేశ సర్వస్వాతంత్ర్యానికి,సమగ్రతకు,జాతీయ గౌరవానికి తాను ద్వేషయంగా పెట్టుకొన్న లక్ష్యాలకు, ఆశయాలకు విఘాతాన్ని కలిగించ గలవనికూడా ఆతీర్మానంలో స్పష్టంచేశారు

కాశ్మీరు సమస్యపై వచ్చే వత్తిడులకు బెదరింపులకు వ్యతిరేకంగా భారతదేశ సమగ్రతను, గౌరవాన్ని కాపాడేందుకు ప్రధాని నెహ్రూ, భారత ప్రభుత్వం తీసుకొనే దర్యాలను పూర్తిగా బలపరచడానికి మహాసభ నిర్ణయించింది

మిలటరీ ఒడంబడికల్లోకి భారతదేశం ఏ పరిస్థితుల్లో లాగబడకుండా చూడటానికి తాను కృతనిశ్చయులై వున్నామని కూడా ఆ తీర్మానంలో స్పష్టంచేశారు.

భారతచైనా వివాదం

భారత-చైనా వివాదాన్ని సంప్రతింపుల ద్వారా పరిష్కారం పాదించేందుకు అరుకొలంబో రాజ్యాలకు తోడ్పాటు ఇవ్వవలసిన దిగా ప్రపంచంలోని అన్ని శాంతికాముక దేశాలకు మహాసభ మరొక తీర్మానంలో విజ్ఞప్తి చేసింది.

కొలంబో ప్రతిపాదనలకు ఏమాత్రం జాగు చేయకుండా చైనా ప్రభుత్వంచే అంగీకరింపచేసేందుకు ప్రపంచ ప్రజాభిప్రాయం తన పలుకుబడిని వినియోగించాలని ఈ తీర్మానంలో అన్నారు.

వివాదాన్ని పరిష్కరించేందుకు ప్రభుత్వం చేస్తున్న శాంతియుత ప్రయత్నాల పట్ల మహాసభ తన హర్షాన్ని వెలిబుచ్చింది.

అణ్వస్త్రపరీక్షల ఒప్పందం

అణ్వస్త్ర పరీక్షల ఒప్పందాన్ని మహాసభ హర్షించింది ఈ ఒప్పందంపై సంతకాలు జరగడం శాంతి శక్తుల విజయంగా పరిణమించారు. ప్రజారిమ్మలనకు వినియోగపడే అణ్వస్త్రాలను పూర్తిగా నిషేధించేందుకు పోరాటాలను ఉధృతపరిచే ప్రయత్నాలు చేయాలని అన్నారు.

సంప్రతింపులను ఇంకాకొనసాగించి తక్షణ సంపూర్ణ నమగ్రనిరాయుధీకరణ ఒప్పందానికి ప్రాతిపదిక ఏర్పర్చవలసినదిగా 17 దేశాల నిరాయుధీకరణసమావేశానికి మహాసభ విజ్ఞప్తి చేసింది.

ఆఫ్రికాలోని పోర్చుగల్ వలస ప్రజల పోరాటం ప్రతిఘటన పోరాటంపట్ల మహాసభ మరొక తీర్మానంలో హర్షం వెలిబుచ్చింది.

పోర్చుగల్‌కు వ్యతిరేకంగా అంతర్జాతీయ అభిప్రాయాన్ని సేకరించేందుకు బరాస జనరల్ అసెంబ్లీలో ఈమధ్య ఆఫ్రికాదేశాలు తీసుకున్న చొరవను మహాసభ అభినందించింది.

మరొక తీర్మానంలో, బరాస జనరల్ అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానాన్నిగూడా లెక్కచేయకుండా ఆఫ్రికా జాతీయనాయకులపై విద్రోహ నేరవిచారణలను తిరిగి ప్రారంభించినందుకు దక్షిణాఫ్రికాను ఈ మహాసభ విమర్శించింది

జర్మనీ సమస్య

జర్మన్ శాంతి ఒడంబడిక చేసుకోవలసినదిగా మహాసభ విజ్ఞప్తిచేసింది రెండు జర్మనీలున్నాయని వాస్తవ సరిహద్దులను అంగీకరిస్తూ శాంతిఒడంబడిక జరగాలి, రెండు జర్మన్ దేశాలు, అణ్వాయుధాలు కలిగివుండ రాదని, ఎంరక్షించడాన్ని ఉత్పత్తిచేయడాన్ని సంపాదించు కోవడాన్ని నిషేధించాలి రెండు జర్మన్ రాజ్యాలమధ్య వాణిజ్య సాంస్కృతిక సంబంధాలను పెంపొందించేటందుకు ప్రయత్నాలు చేయాలి

తమ సార్వభౌమాధికారాన్ని, ప్రాదేశిక సమగ్రతను అమెరికా సామ్రాజ్యవాద ఆర్థిక, సైనిక దురాక్రమణల నుండి కాపాడుకోవేందుకు క్యూబా ప్రజలు జరుపుతున్న పోరాటంపట్ల మహాసభ తన సౌహార్దభావాన్ని వ్యక్తపరిచింది.

డా॥ కిచ్లూ స్మారక చిహ్నం

శాంతి మహాసభ మొదట అధ్యక్షుడు డా॥ సైఫుద్దీన్ కిచ్లూ స్మారకచిహ్నం ఏర్పాటు చేయడానికి నిధులను పోగుచేసేందుకు ఒక కమిటీని ఏర్పర్చాలని అఖిల భారత శాంతి మహాసభ నేడిచ్చిన సమావేశంలో నిర్ణయించింది.

చైనాలో అమెరికా యూ-2 విమానం కూల్చివేత

హాంకాంగ్ నవంబరు 2

కొమింటాంగ్ స్థావరాలు చెందిన అమెరికా యూ-2 విమానం చైనా తూర్పు ప్రాంతంలో ఎగురుతూ చైనా వైనికులు కూల్చివేసినట్లు నవచైనా వార్తాసంస్థ నిన్న ఇక్కడ ప్రకటించింది,

చైనా భూభాగాన్ని అతిక్రమించిన అమెరికా యూ-2 విమానాన్ని చైనావారు యూ కూల్చివేయడం ఇది రెండోసారి

యూ-2 విమానం చాలా ఎత్తున ఎగురుతూ వుండగా దానిని కూల్చివేశారు

నల్లగొండ జిల్లాలో రోడ్ల నిర్మాణానికి జిల్లా ఎస్టిమేట్లు రు 5.01 లక్షల రూపాయలు కేటాయించింది.

ద్రాక్షసారాయం, బీర్ ఉత్పత్తికి లైసెన్సులు

ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వాలని రాష్ట్రప్రభుత్వ యోచన

హైద్రాబాద్, నవంబరు 2

రాష్ట్రంలో మద్యపాన నిషేధం అమల్లోవున్న పదకొండు జిల్లాలలో ఈ యేడు అమలు జరపబడిన "నీరా పథకం"వల్ల రెండుకోట్ల రూపాయల ఆదాయం రాగలదని ప్రభుత్వం ఆశిస్తోందని రాష్ట్ర ప్రభుత్వ ఎక్సైజ్, మద్యపాన నిషేధశాఖా మంత్రి శ్రీ యం. ఆర్. అప్పారావు నేడిక్కడ పత్రికా విలేకరులతో చెప్పారు

(నీరా దుకాణాలువేలం వేయడం నెందీ వృక్షాలనుండి నీరా తీయడానికి లైసెన్సు లివ్వడం ఈ పథకం లక్ష్యం)

నీరా దుకాణాలవేలం వల్లా, నెందీవృక్షాలకు లైసెన్సు లివ్వడంవల్లా భవిష్యత్తులో ఆదాయం పెరుగుతుందని ఆయన అన్నారు

ద్రాక్షసారాయం బీర్, తదితర మద్యపానీయాలు తయారు చేయడానికి ప్రైవేటు వ్యక్తులకు లైసెన్సులిచ్చే ప్రతిపాదన ఒకటి ప్రభుత్వ పరిశీలనలో కలదని శ్రీ అప్పారావు తెలియ జేశారు

మద్యపానీయాల తయారీకై బట్టీలు ఏర్పాటు చేయడానికి అనుమతిగోరుతూ ప్రయివేటు వ్యక్తులవద్దనుంచి ప్రభుత్వానికి దరఖాస్తులు వచ్చాయని ఆయన వెల్లడించారు.

మధ్య ప్రాచ్య రైల్వే మండలం ఆవశ్యకత

విజయవాడలో అఖిలపక్ష సమావేశ విజ్ఞప్తి

విజయవాడ, నవంబరు 2

నికింద్రాబాద్ కేంద్రంగా విజయవాడ గుంతకల్, నికింద్రాబాద్, షోలాపూర్ రైల్వే డివిజన్లనుకలిపి మధ్య తూర్పుమండలంగా ఏర్పాటుచేయటానికి కేంద్ర ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలని కోరుతూ నేటి సాయంత్రం యిచ్చటజరిగిన అఖిలపక్ష సమావేశం తీర్మానించింది

సమావేశానికి ఆంధ్రప్రదేశ్ రైల్వే ప్రయాణీకుల సంఘ అధ్యక్షులు శ్రీ సూర్యదేవర సంజీవరాయుంగారు అధ్యక్షత వహించారు

కాంగ్రెస్, ప్రజాపార్టీ, ఎఐ సోషలిస్టు పార్టీ, స్వతంత్రపార్టీ జనసంఘ్, రైల్వే కార్మిక యూనియన్ల ప్రతినిధులు సమావేశంలో పాల్గొన్నారు

ఆంధ్రప్రదేశ్ ప్రాంతం మూడు రైల్వే జోనులలో ఉండటం మూలకంగా ప్రయాణీకులు, వ్యాపారస్తులు, ఉద్యోగులు, పరిశ్రమలు కూడా ఎన్నో యిబ్బందులకు లోనుకావాల్సి వస్తోందనీ, రవాణా సౌకర్యాలు అభివృద్ధికి ఆటంకం కల్గటంవల్ల రాష్ట్ర ఆర్థిక పారిశ్రామిక అభివృద్ధికి ఆర్డంకిగా ఉందనీ ఆ తీర్మానంలో తెలియజేశారు

ఆంధ్రప్రభుత్వం వెంటనే కదిలి మధ్య తూర్పు మండలం ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకునేటట్లు చూడాలని కూడా కోరారు.

శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు యీ విషయం గురించి శ్రద్ధతీసుకొని ఆయా సమావేశాల్లో ఆందోళన చేయాలని కూడా విజ్ఞప్తి చేశారు, పార్లమెంటు సభ్యులకు కూడా విజ్ఞప్తి చేశారు

ప్రధాన మంత్రి శాస్త్రి రాయబారం పెళ్ళటానికి, రాష్ట్రంలోని అన్నిరకాల ప్రజలతోనూ పారిశ్రామిక, వాణిజ్య సంఘాలతోనూ సంబంధాలను పెట్టుకొని యీ కార్యక్రమాన్ని జయప్రదం చేయటానికి డాక్టర్ అద్దమాంబ అధ్యక్షులుగాను శ్రీ ఎస్ సంజీవరాయణంగారు కార్యదర్శిగాను, అన్నిపక్షాల ప్రతినిధులతో కలసిన అఖిలపక్ష కమిటీని ఎన్నుకున్నారు.

శ్రీయుతులు కె రామమోహన్‌రావు, కె రోశయ్య, కె. భావన్నారాయణ, తుమ్మల చౌదరి, ఈ కోటేశ్వరరావు ప్రకాశదండ్ర శరభరి కె విశ్వనాథ్ తన్య, డాక్టర్ టి. వి ఎన్, చలపతిరావు వి. కె. చౌదరి శివరామశర్మ, జి ఎల్, నరసింగరావు, ఎస్ కనకారావు మొదలైనవారు సభలో ప్రసంగించారు. (వి వి)

కమ్యూనిస్టు కార్యకర్తపై కాంగ్రెసువాదుల ఘాతుకం

ఇంటిపైబడి అందరినీ కొట్టి, చివరికి ఇంటికి నిప్పంటించి కాల్చినవైనం

హైద్రాబాద్ నవంబరు 2

మెదక్‌జిల్లా సిద్దిపేట తాలూకా కొండపాగ్రామంలో ఒక కమ్యూనిస్టు కార్యకర్తపై తీవ్రంగా కొట్టి, యింటిలో సామాన్లు లూటీచేసి ఆయన యింటికి నిప్పంటించి కాల్చివేసిన ఘాతుకచర్యను గురించి సిద్దిపేట తాలూకా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి తెలుపుతున్నారు.

అక్టోబరు 28 వ తేదీరాత్రి ఎనిమిది గంటలకు మహమ్మద్ గౌస్, వట్లా నరసయ్యగార్లతో సహా కొంతమంది స్థానిక గూండాలుస్థానిక కమ్యూనిస్టు కార్యకర్తఅయిన శ్రీ సిద్దారెడ్డి యింటిపైదాడిచేసి, వీళ్లతోసహా యింటిలోవున్నవారందరినీ కొట్టారు. సామానులతో యింటిని తగులబెట్టారు దాదాపు 15 వేల రూపాయల తరకూ నష్టపెట్టారు ఇంటిలో అయిదువేల రూపాయల విలువగల బంగారం, వెండి వస్తువులు, కొంత నగదుకూడాపుంది

గ్రామ సంచాయతీ, పోలీసు ఎంటేలు అక్కడ వుండగానే ఈ ఘాతుక చర్య జరగడం స్థానిక ప్రజలను ఆశ్చర్య చకితులను చేసింది యాభై అరవై మంది గూండాలు ఇంటిని ఈ విధంగా తగులబెడుతూ వుండగా ఇవేమి అన్యాయమని వారు ఒక్కమాటకూడా అనలేదు

త్వరలోనే గ్రామ సంచాయతీ ఎన్నికలు జరుగబోతున్న దృష్ట్యా సిద్దారెడ్డిగారికీగ్రామంలో అపారమైన ఎలుకుబడి దృష్ట్యా గ్రామస్థులను భయపెట్టి లొంగదీ ఎరోవాలని కాంగ్రెసువారు ఒకారంగా ఈ ఘాతుకాన్ని తలపెట్టారు.

ఈ సమస్యపై పోలీసులు వెంటనే తగిన చర్యలను తీసుకొనకపోతే ఈ కల్లోలం తతిమ్మా గ్రామాలకుకూడా వ్యాపించేప్రమాదం వుంది (వి వి)

వత్రికా ప్రకటన వెలువడింది

ఈ నెలాఖరులోగానే డాక్టరు మెహతా తన రాజీనామాను ఎదవని స్వీకరించుతారు.

సింహళ సంగీత నాటక రంగం ఢిల్లీనుండి బొంబాయికి నవంబరు 8 న తేదీన వచ్చారు.

సోషలిజంపై కాంగ్రెసు లక్ష్యం

ప్రధాని నెహ్రూ వివరణ

జయపూర్ నవంబరు 2

వచ్చే జనవరిలో భువనేశ్వర్‌లో జరుగబోయే కాంగ్రెసు మహాసభ ఆమోదంకోసం సోషలిజంపైనా, సమస్త నిర్మాణానికి సంబంధించిన సమస్యలపైన జయపూర్ ఎఐసిసి కాన్ని సిఫార్సులను చేయవచ్చునని ప్రధాని నెహ్రూ నేడిక్కడ సూచనప్రాయంగా తెలియజేశారు

కాంగ్రెసువారి నెదుర్కొంటున్న ఈ ప్రధాన సైన సమస్యలపై జయపూర్ ఎఐసిసి సిఫార్సులు చేయడంవలన కాంగ్రెసువారు తమ మనస్సుల్లో నిర్ధారణ చేసుకోడానికి తగిన వ్యవధి పుండగలదన్నారు

ఇక్కడ బహిరంగసభలో ప్రసంగిస్తూ శ్రీ నెహ్రూ ఈ విషయాన్ని చెప్పారు

సోషలిజంగురించి అయన మాట్లాడుతూ దేశంలో సాంఘిక, ఆర్థిక సమానత్వాన్ని నెలకొల్పాలనేది కాంగ్రెసు ఉద్దేశ్యమన్నారు.

ఆల్జీరియాకు చైనా అప్పు

ఆర్థిక, సాంకేతిక సహకార వొప్పందం

ఆల్జీర్స్, నవంబరు 2

ఆల్జీరియా, చైనాలమధ్య ఆర్థిక, సాంకేతిక సహకారంపై ఒక వొప్పందం మొన్న కుదిరిందని నేడిక్కడ ప్రకటించారు.

ఈ ఒప్పందంలో ఒకభాగంగా చైనా ఆల్జీరియాకు అయిదుకోట్ల డాలర్లను అప్పుగా యిస్తుంది

ఈ వొప్పందంపై ఇక్కడ ఆల్జీరియా విదేశాంగమంత్రి మహ్ అబ్దుల్ వెడ్‌వెటుప్లికా చైనా ప్రతినిధి సెంగియాలాసంతకాలుపెట్టారు

తటస్థదేశాల మహాసభపై నాజర్ - హైయిలీ సెలాసీల చర్చలు

కైరో నవంబరు 1

ఐక్యఅరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాజర్, ఇథియోపియా చక్రవర్తి హైయిలీ సెలాసీల మధ్యజరిగిన సంభాషణలలో తటస్థ దేశాల రెండవసభ ప్రతిపాదన ప్రభుత్వ స్థాన మాక్రమించుతుందని అధికార పూర్వకంగా తెలిసింది

ఈ విషయమైటిలోతో సంభాషణలు జరిపిన తరువాత మూడు రోజులు అధికార పర్యటన జరిపేనిమిత్తం సెలాసీ సోమవారంనాడు ఇక్కడకు వచ్చారు

సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో స్వదేశానికి తిరిగి రావటంతో మహాసభ స్థలం, తేదీ విషయంపై శీఘ్రంగా సమాలోచనలు జరుగుతాయని ఎరిగినవర్గాలు భావిస్తున్నారు

మహాసభ స్థలాన్ని ఎన్నుకోవటం ప్రధాన సమస్యగా పరిగణిస్తున్నారు. బెల్‌గ్రేడ్ సభకు హాజరయిన 24 తటస్థ దేశాలతోపాటు మరో 30 ఆఫ్రికా దేశాలు ఈ సభకు హాజరవుతాయి ఈ 30 దేశాలు ఇంతకుముందు అడిస్ అబాబాలో జరిగిన సభలో తటస్థ దేశాలుగా వుంటాయని ప్రతిజ్ఞ తీసుకున్నాయి.

"అమెరికాకొత్త కీలుబొమ్మలు అధికారంలోకి వచ్చారు"

దక్షిణ వియత్నాంలోని సైనిక తిరుగుబాటుపై సోవియట్ వ్యాఖ్య

మాస్కో, నవంబరు 8

"దక్షిణ వియత్నాంలో నూతన అమెరికా కీలుబొమ్మలు అధికారంలోకి వచ్చారని" సైగాన్‌లో జరిగిన సైనిక తిరుగుబాటుపై సోవియట్ ప్రభుత్వ పత్రిక 'ఇజ్వెస్తియా' నేడు వ్యాఖ్యానించింది

దక్షిణ వియత్నాంలో పరిపాలన సాగించుచున్న తమ పాత కీలుబొమ్మలు ప్రజలద్వేషితో విరంకుశులుగా మరింతగా బయటపడిపోయినందున వారు తమ అమెరికా యజమానులను సంతృప్తిపరచలేకపోయారని ఆ పత్రికవ్యాఖ్యానించింది

"ఇజ్వెస్తియా" చేసిన వ్యాఖ్యలో యింకా ఇలా వుంది

1954 లో అమెరికా నుండి అధికారాన్ని పొందిన డిన్‌దియమ్ ప్రభుత్వం ప్రజలకు వ్యతిరేకమై కూల్చివేయబడింది అయితే సైగాన్ నుండి అందిన సమాచారాన్నిబట్టి వాషింగ్టన్ నుండి వెలువడుచున్న 'అభిప్రాయాలనుబట్టి ఇప్పుడు అధికారంలోకి వచ్చినవారు నూతన అమెరికన్ కీలుబొమ్మలుగా స్పష్టపడుతున్నది.

తిరుగుబాటుచేసిన సైనికాధికారులు సైన్యానికి యిచ్చిన తమ మొదటి విజ్ఞప్తులోనే తమ ప్రజావ్యతిరేక కార్యక్రమాన్ని బయట పెట్టారు కమ్యూనిస్టులపై పోరాటాన్ని కొనసాగించవలసిందిగా కోరారు అంటే తమదేశం నిజమైన అభివృద్ధికి పాటుబడే దేశభక్తులతో వ్యతిరేకంగా పొరాడవలసిందిగా కోరి రన్నమాట

'జాతీయ విముక్తి సంఘటన' నాయకత్వానగల ప్రజాసాయుధ సైనికులు దక్షిణ వియత్నాంలోని అత్యంత హేయభాగాన్ని స్వాధీనపరచుకొన్నారు.

ప్రపంచంలోని కొన్ని పత్రికల వ్యాఖ్యలను బట్టిచూస్తే దక్షిణవియత్నాంలో మరింతతీక్ష్ణం కల్పించుకోవడానికి అమెరికా తయారవుతున్నట్లు కనబడుతోంది అయితే ఒక నిరంకుశ పాలనకు బదులు మరో నిరంకుశ పాలనవస్తే తమ పరిస్థితి మెరుగవుతుందని అమెరికా సామ్రాజ్యవాదులు వృథా ఆశలు పెట్టుకొంటున్నారని చెప్పవలసి వస్తున్నది.

ప్రపంచ శాంతికై సింహళం రష్యాల కృషి పాముఖ్యత

సింహళ సోవియట్ దేశాల సంయుక్త ప్రకటన

కొలంబో, నవంబరు 1

అంతర్జాతీయవివాదాలను పరిష్కరించేందుకు ఆసియాలోను, ప్రపంచమంతటా శాంతిని నెలకొల్పేందుకు సింహళ ప్రభుత్వమూ, ప్రధాన మంత్రి శ్రీమతి సిరిమావో బండారునాయకే కృషిని సోవియట్ యూనియన్ గొప్పగా ప్రశంసించింది

సోవియట్ యూనియన్‌లో 3 రోజులు శ్రీమతి సిరిమావో పర్యటన తరువాత వెలువడ్డ సింహళ-సోవియట్ సంయుక్త ప్రకటనలో భారత-చైనా సరిహద్దు వివాదంపై కొలంబో సమావేశ కృషిని శ్లాఘించారు

ఈ ప్రకటన మాస్కో-కొలంబోలలో ఒకే సమయాన విడుదలయింది.

ప్రసంగ ఉద్రిక్తతలను తగ్గించడంలో, సోవియట్ యూనియన్, వ్యక్తిగతంగా విశిష్ట కృషిచేస్తున్న కృషిని సింహళం హృదయపూర్వకంగా అభినందిస్తున్నది

సాధారణ సంపూర్ణ నిరాయుధీకరణ పూర్తి బలసత్వ నిర్మూలనం వివాదాలను శాంతియుతంగా పరిష్కరించు కోవడం' వగైరా అనేక సమస్యలపై,సోవియట్-సింహళ దేశాలు ఏకాభిప్రాయాన్ని వెలిబుచ్చాయి మాస్కో అణ్వస్త్ర నిషేధ ఒప్పందాన్ని హర్షించారు జాతీయ విముక్తి పోరాటాలను ఉద్యమ దేశాలు బలపరుస్తున్నాయి. కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాలు స్వేచ్ఛగా అభివృద్ధి చెందుకుండా అడంకాలను ఏర్పరచడాన్ని వీరు ఖండించారు,

స్నేహం, సమానత్వ సహకారం ఎరప్పరాదగాహన ప్రాతిపదికగా సింహళ-సోవియట్ సంబంధాలను పెంపొందించుకోవాలనిఅన్నారు. సింహళ-సోవియట్, ఆర్థిక-సాంకేతిక సంబంధాలపై గూడా చర్చలు జరిగాయి.

17 దేశాల నిరాయుధీకరణ సమావేశ దేశాధిపతుల సమావేశం జరగాలన్న సోవియట్ ప్రతిపాదనను సింహళం బలపరచింది

సింహళ సోవియట్ సంయుక్త ప్రకటన సింహళ దేశానికి సంపూర్ణంగా ఆమోద యోగ్యమైన పత్రం" అని సిలోన్ డైలీ న్యూస్ పత్రిక వ్రాసింది:

సింహళ కమ్యూనిస్టు పత్రిక వ్యాఖ్య

సింహళ కమ్యూనిస్టు పార్టీ వార పత్రిక 'ఫార్వర్డు' ప్రధానమంత్రి శ్రీమతి సిరిమావో బండారునాయక్ సోవియట్‌పర్యటను బ్రహ్మాండమైన విజయమని ఎగ్రికించింది. ఈ పర్యటన ఎలిగాలు త్వరలోనే ఆచరణలో కనుపడతాయి

శ్రీమతి సిరిమావో బండారునాయకే చెబుతున్న తటస్థ విధానంలో విజాయితీ కనపడాలంటే పశ్చిమ జర్మన్ తత్రిపుతు లొంగడం మానుకోవాలి జర్మన్ డెమొక్రటిక్ రిపబ్లిక్ (తూర్పు జర్మనీ)ని గుర్తించాలి ఇతర అసియా దేశాలవలెనే సింహళం కూడా దక్షిణాఫ్రికాతో వ్యాపారాన్ని రద్దుచేసుకోవాలి అని 'ఫార్వర్డు' విమర్శించింది

టైమ్స్ ఆఫ్ సిలోన్ పత్రిక సంయుక్త ప్రకటనపై వ్యాఖ్యానించుతూ రంగు వివక్షత విధానాన్ని విమర్శించినందుకు హర్షం వెలిబుచ్చింది.

అమెరికా మంతనాలు

(1 వ పేజీ తరువాయి)

లను కలుసుకోడానికి వేలాది బౌద్ధులు వారి ఆలయాల్లో గుమికూడారు.

ఒక కథనం

గోడిన్‌దియమ్‌నీ అతని సోదరుడు గోడిన్‌నూను,గస్తీ సైనికులు కొందరు కాల్చి చంపారని సైగాన్‌నుండి ధృవపడని ఒకవార్త.

తిరుగుబాటు ప్రారంభం కానే వారిద్దరూ అధ్యక్ష భవనంనుండి పారిపోయారనీ, అయితే గస్తీ సైనికులు కొందరు వారిని గుర్తించి కంగాటు కొద్దీ కాల్చి చంపాలనీ, ఈ వార్త తెలుపుతూంది. వారిద్దరికవాలూ, సైగాన్ జంట నగరమయిన చలోన్‌లో కనిపించాయట. అక్కడనుండి తిరుగు బాటుదిమిత కార్యాలయానికి వాటినిహార్పారట

ఈ ఇద్దరిని గురించి సైగాన్ రేడియోతో ఇప్పు డేలాంటి వార్తలూ వెలువడలేదు, కాని, నమ్మదగినవారు వారిద్దరి శవాలను చూచినట్లు చొత్యవర్గాలవలన తెలుస్తున్నదని హాంగ్ హూన్ నుండి ఒక వార్త వెలువడింది.

దేశంలో సైనికుల అధికారం గట్టిగా పేర్కొనేందనీ అనీతికరమయినగోడిన్‌దియమ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం మిగిసిందా సైగాన్ రేడియో గతరాత్రి ఒక ప్రకటన చేసింది.

ప్రస్తుతానికి విప్లవ జనరల్ కౌన్సిల్ ప్రభుత్వాన్ని నిర్వహిస్తుందని తిరుగుబాటు నాయకుడు మేజర్ జనరల్ దోంగువాన్ మిన్ రేడియో ప్రకటన చేశారు.

గోడిన్‌దియమ్ స్థానంలోకి తత్అధ్యక్షునినియమించటం జరగదలిచారా తటస్థ తన్నప్రకటనలో తెలిపారు

రాజ్యాంగసభనూ, రద్దుచేసి, జాతీయసభనూ రద్దుచేసినట్లు సైగాన్‌లో మరొక అధికార ప్రకటన వెలువడింది.

కమ్యూనిస్టు నెగిల్లా సేనలపై యుద్ధం సాగించడం, పొరుగుదేశాలతో దౌత్యసంబంధాలు అన్ని రాజకీయ పార్టీలకూ స్వేచ్ఛ, మత స్వాతంత్ర్యం, కమ్యూనిస్టేతర రాజకీయ కైదీలపరి విడుదల, వత్రికా స్వాతంత్ర్యం అనే ఆరు అంశాలతోకూడిన విధాన ప్రకటనను కూడా కొత్త అధికారవర్గం చేసింది

దక్షిణ వియత్నామ్ కమ్యూనిస్టులకై యుద్

ఈ వారం ధరల సమీక్ష

విజయవాడ నవంబరు 2

విజయవాడ మార్కెట్టింగు ఆఫీసరు నేడందు చేసిన ఉత్పత్తిదారుల నుండి కొనుగోలుచేయు వ్యవసాయ పంటల 1-11-63 తేదీతో అంత మయ్యే వారమలోని ధరల సమీక్ష

ఒక క్వింటాల్ ధరలు ఒక క్వింటాల్ అనగా 100 కిలోగ్రాములు లేదా 220½ పౌన్లు.

వాతావరణం తేమవారం వాతావరణం.

మార్కెటు దిగుమతులు: (1) నెల్లూరు మార్కెటులు క్రిందటివారపు నిల్వలు, ఈవారపు దిగుమతులతోసహా ఉన్న 6 200 క్వింటాల్స్ బియ్యంలో ఈ వారం 5 300 క్వింటాల్స్ బియ్యం అమ్మకాగా వారాంతమునకు 900 క్వింటాల్స్ బియ్యం మిగిలియున్నవి (2) రేపల్లె మార్కెట్టులు క్రిందటివారపు నిల్వలు, ఈవారపు దిగుమతులతోసహా ఉన్న 2 213 క్వింటాల్స్ బియ్యంలో ఈవారం 3709 క్వింటాల్స్ బియ్యం అమ్మకాగా వారాంతమునకు 1,934 క్వింటాల్స్ బియ్యం మిగిలియున్నవి. (3) బాపట్లలో మార్కెట్టుకు క్రిందటివారపు నిల్వలు, ఈవారపు దిగుమతులతోసహా ఉన్న 3,815 క్వింటాల్స్ బియ్యం పూర్తిగా ఈ వారం అమ్మ అయినవి (4) గుంటూరు మార్కెట్టుకు క్రిందటి వారపు నిల్వలు ఈ వారం దిగుమతులతోసహా ఉన్న 10,003 క్వింటాల్స్ బియ్యం, 3532 క్వింటాల్స్ శనగలు, 798 క్వింటాల్ మిర్చి 840 క్వింటాల్స్ నెయ్యి ఈ వారం 440 క్వింటాల్ బియ్యం, 140 క్వింటాల్ అపరాలు 304 క్వింటాల్ మిర్చి 620 క్వింటాల్స్ నెయ్యి అమ్మకాగా వారాంతమునకు 7473 క్వింటాల్ బియ్యం, 3332 క్వింటాల్స్ అపరాలు, 394 క్వింటాల్స్ మిర్చి, 25 క్వింటాల్స్ నెయ్యి మిగిలియున్నవి (5) గుండివాడ మార్కెట్టుకు క్రిందటివారపు నిల్వలు, ఈ వారపు దిగుమతులతోసహా ఉన్న 10879 క్వింటాల్స్ బియ్యంలో 4070 క్వింటాల్స్ బియ్యం అమ్మకాగా వారాంతమునకు 10,809 క్వింటాల్స్ బియ్యం మిగిలియున్నవి. (6) భీమవరం మార్కెట్టుకు క్రిందటి వారపు నిల్వలు, ఈ వారపు దిగుమతులతోసహా ఉన్న 28,481 క్వింటాల్స్ బియ్యంలో ఈ వారం 4800 క్వింటాల్స్ బియ్యం అమ్మకాగా వారాంతమునకు 24,181 క్వింటాల్స్ బియ్యం మిగిలియున్నవి (7) విజయవాడ మార్కెట్టుకు క్రిందటి వారపు నిల్వలు, ఈ వారపు దిగుమతులతోసహా ఉన్న 41,487 క్వింటాల్ బియ్యం 2150 క్వింటాల్ కందులు, 10,150 క్వింటాల్స్ మినుములు, 13,[illegible] క్వింటాల్స్ పెసలు 18,990 క్వింటాల్ శనగలతో ఈ వారం 17,145 క్వింటాల్ బియ్యం, 1082 క్వింటాల్ కందులు, 2168 క్వింటాల్ మినుములు, 4864 క్వింటాల్ పెసలు, 8450 క్వింటాల్ శనగలు అమ్మకాగా వారాంతమునకు 24,042 క్వింటాల్స్ బియ్యం, 107[illegible] క్వింటాల్ కందులు, 7982 క్వింటాల్స్ మినుములు, 9101 క్వింటాల్స్ పెసలు 12480 క్వింటాల్స్ శనగలు మిగిలియున్నవి.

ధరల సమీక్ష

బియ్యం రెండవ రకం తాడేపల్లిగూడెంలో రు 1-33, కాకినాడలో రు 1-33 నర్సాపురంలో రు 1-00 పెరిగినది.

మిల్లు బియ్యం మొదటిరకం, నెల్లూరులో రు 1-50, ఆముదాల మనసలో రు 1-42, గుడివాడలో రు 1.00, నర్సాపురంలో రు 2-00 పెరిగినది, రెండవ రకం, నెల్లూరులో రు 1-00 తాడేపల్లి గూడెంలో రు 1-30, కాకినాడలో రు 1-34, ఆముదాల వలసలో రు 2-27 పెరిగినది పార్వతీపురంలో రు 2-30 తగ్గినది

నార - మొదటిరకం విజయనగరంలో రు 1-34 తగ్గినది. రెండవ రకం విజయనగరంలో రు 1-34 తగ్గినది మూడవ రకం విజయనగరంలో రు 1-34 తగ్గినది.

వేరుశెనగ కాయలు విజయనగరంలో రు 1-32 పెరిగినది పప్పు విజయవాడలో రు 1-11, అంతపురంలో రు 1-67, ఆముదాలవలసలో రు 3-34 పెరిగినది ఆదోనిలో రు 4-00, కడపలో రు 2 03 తగ్గినది

నూనె గుంటూరులో రు 3-00 పెరిగినది విజయవాడలో రు 3-00, ఆదోనిలో రు2-30 విజయనగరంలో రు 2-22, ఆముదాలవలసలో రు 16-67 తగ్గినది

అపరాలు- కందులు విజయవాడలో రు. 1-00 పెరిగినది మినుములు: రాజమండ్రిలో రు1-00 పెరిగినది విజయనగరంలో రు 0-33, ఆముదాలవలసలో రు 2-14, పార్వతీపురంలో రు 1-17 తగ్గినది పెసలు విజయవాడలో రు 1-00 గుంటూరులో రు 1-00, పెరిగినది. విజయనగరంలో రు 2-15 తగ్గినది. శనగలు రాజమండ్రిలో రు 1-00 పెరిగినది విజయవాడలో రు 3-00, విజయనగరంలో రు 1-07 తగ్గినది

జీడిపప్పు: మోరిలో అమెరికన్ రకం రు 2-00 పెరిగినది ఇండియన్ రకం వేటపాలెంలో రు 5-00 పెరిగినది. బద్దలు మోరిలో రు 2-00 పెరిగినది. ముక్కలు. మోరిలో రు 1-00 పెరిగినది.

నూనె: దుగ్గిరాలలో కొప్పుడులు 15 రు. దుంపలు 12-00, కాస్పురరకం రు17-00లు పెరిగినది

పచ్చిమిర్చి: లాము: రాజమండ్రిలో రు 5 పెరిగినది. ఏలూరులోరు. 2-50 విజయవాడలో రు 5 తగ్గినది. నన్నం విజయవాడలో రు 7-50తగ్గినది

వెల్లుల్లి మొదటిరకం అనకాపల్లిలోరు 16-50 పెరిగినది, హిందుపురంలో రు. 5-00 తగ్గినది రెండవ రకం: అనకాపల్లిలో రు 11పెరిగినది. ఇందుపురంలో రు 5 లు తగ్గినది మూడవ రకం: అనకాపల్లిలో రు 12-30 పెరిగినది, హిందుపురంలో రు 5-00 తగ్గినది

పుగాకు: విజయవాడలో రు 10 తగ్గినది

నిమ్మపండ్లు: విజయవాడలో రు 1 తగ్గినది

ఉల్లిపాయలు: నిజామాబాదులో రు 2-50, కడపలో రు 2-58 పెరిగినది

క్షయవ్యాధి నిరోధకములు

త్వరిత రోగ నిర్ణయము - ఏమరుపాటు ఎక్కిళ్ళే పరీక్ష.. జేబులేబరి మొదలైన పరీక్షలవల్ల అనుమానము లేని కేసులలో క్షయవ్యాధి త్వరితముగా కనుగొనవచ్చును కుటుంబంలోని ఒక కేసు కనుగొన్న తర్వాత యితర కేసులు, బాగా వ్యాపించి వున్న కేసులు కూడ కనుగొనుటకు దారితీస్తుంది త్వరిత రోగ నిర్ణయము అనగా త్వరిత చికిత్స చేయటమే.

చికిత్స :- వ్యాప్తిలో వుండి ఎక్కువగా ఉపయోగించుచున్న మందులు ఐసోనయాజిడ్, స్ట్రెప్టోమైసిన్, మరియు పీఏస్, ఈ మందులు సూక్ష్మజీవులన్నిటిని చంపలేవు అయితే సూక్ష్మజీవులు వృద్ధి పొందకుండగా నిరోధించగలవు క్షయవ్యాధి పీడితులందరూ చికిత్స చేసుకొంటే అత్యధిక సంఖ్యాకులు స్వస్థత చెందుదురు.

ఈ క్షయవ్యాధి నిరోధకములకు - విదులు కావలెను సీలు అమ్మకపు ఉద్యమము అనగా కావలసిన విదులు సంపాదించటమే.

టి. బి. నశ్శ కొని మీ రాష్ట్ర టి. బి. అసోసియేషన్‌ను వృద్ధి చేయండి.

ఒక టి. బి. సీలు ఖరీదు పది నయాపైసలు మాత్రం

సీళ్లు దొరకుచోటు

ది ట్యూబర్ కులోసిస్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, బంకట్‌పురా, హైద్రాబాద్ మరియు దాని యితర ఏజెన్సీలలోనూ.

14 వ టి. బి. సీలు అమ్మకపు ఉద్యమము

(ది ట్యూబరు కులోసిస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా న్యూఢిల్లీవారిచే ప్రచురితము)

స్థలదాతలు: విశాలాంధ్ర.

రేడియో

మంగళవారం, నవంబరు 5

శక 1885 కార్తీక 14

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం 6-30 సుప్రభాతం; 6-35 ప్రసార విశేషాలు, 6-40 అం. వా. 6-45 భక్తి కుసుమాలి తూము నరసింహశాస్త్రి కీర్తనలు, 6-55 సూక్తిముక్తావళి 7-00 కి వా 7-15 వచనాంగం 7-30 పండిట్ ఓంకార్‌నాథ్ రాజాన్ 8-00 అం వా 8-15 దేశభక్తి గేయాలు, 8-30 ఎం గోపాలాచారి, 9-00 సమాప్తి

మధ్యాహ్నం 11-30 శాస్త్రీగానం, 11-40 ఉపన్యాసాలకు (హైస్కూ), 12-10 రాజకీయ సమీక్ష 12-20 భారతదేశం - చైనా భూతం 12-30 కార్మికులకు 1-00 పదివాణి: 1-30 లలిత సంగీతం 1 40 హిం. పా. 1-50 తె. వా. 2-00 సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు. 6-05 ప్రాం వా, 6-15 నేటి విశేషం, 6-20 గ్రామస్థులకు 7-00 తె వా 7-15 రేడియో వార్తావాహిని, 7-30 రేడియో సంగీత సమ్మేళన్; 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం వా 9-15 ఇండియా అండ్ ది డ్రామాస్, 9-25 కొత్తపాట 9-30 రేడియో సంగీత సమ్మేళన్ 10-30 అం. వా; 10-35 రేడియో సంగీత్ సమ్మేళన్, 11-00 సమాప్తి - జనగణమన.

హైద్రాబాద్ - ఎ

403.4 మీ (740 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ, 6-40 అం వా 6-45 భక్తి కుసుమాలి; 6-55 సూక్తిముక్తావళి 7-00 కి వా, 7-10 ఈ మాసపుపాట మల్లాది అన్నపూర్ణ, 7-20 సంగీత శిక్షణ (బాంబే) 7-30 భక్తి సంగీత్, 8 00 అం వా; 8-15 విజయవాడలకి 9-00 సమాప్తి

మధ్యాహ్నం 11-40 ఉన్నత పాఠశాలకు, 12-10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ) 12 30 కార్మికులకు: 1 00 పదివాణి. 1-30 వాద్యగోష్ఠి నిలయ విద్వాంసులు 1-40 హిం. వా, 1-50 కి వా, 2 00 హైదరాబాదు వలె, 2-10 ఉ వా. 2-20 హైదరాబాదు వలె, 2-30 సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా, 6-15 ప్రస్తుతాంశం; 6-20 సుగం సంగీత్ 6-30 నగరవాణి 7-00 తె వా; 7-15 కన్నడ శ్రోతలకు, 7-30 హైదరాబాదు వలె; 8-55 ప్రస్తుతాంశం; 9-00 అం. వా. 9-15 ఉ వా; 9-30 హైదరాబాదు వలె; 10-30 అం వా; 10-35 హైదరాబాదు వలె; 11-00 సమాప్తి - జనగణమన.

హైదరాబాద్ - బి

కడప

252.1 మీ (1190 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

39.42 మీ (8355 కిలోసై)

ఉదయం: 6-30 హైదరాబాదు ఎ. వలె; 7-45 సమాప్తి

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాదు ఎ వలె, 9-00 సమాప్తి.

42 02 మీ (7140 కిలోసై)

మధ్యాహ్నం: 11-40 హైదరాబాదు ఎ వలె, 12-10 గాత్ర కచేరి, 12-30 హైదరాబాదు ఎ వలె 2-00 వాద్య కచేరి, 2-30 సమాప్తి.

60 12 మీ (4990 కిలోసై)

సాయంత్రం: 6-00 హైదరాబాదు ఎ వలె, 6-20 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7-00 తె వా, 7-15 రేడియో వార్తావాహిని 7-30 రేడియో సంగీత్ సమ్మేళన్; 8-55 హైదరాబాదు ఎ, వలె, 9-15 ఇండియా అండ్ ది డ్రామాస్; 9-25 విరాసు సంగీతం 9-30 రేడియో సంగీత్ సమ్మేళన్, 11.00 సమాప్తి - జనగణమన.

మద్రాస్ - బి

211.3 మీ (1420 కిలోసై)

60 98 మీ (4920 కిలోసై)

ఉదయం: 6-40 అం వా, 6-45 మంగళగానం; 7-00 తె. వా, 7-15 సంగీత మంజరి 7-30 పు ఎ వలె; 8 00 అం. వా, 8-15 సమాప్తి

211 3 మీ (1420 కిలోసై)

41 90 మీ (7160 కిలోసై)

మధ్యాహ్నం, 12-30 మాధ్యమిక పాఠశాలకు (తమిళము) 1-00 కథనం, 1-30 అం వా 1-40 గీతమంజరి 1-50 తె వా, 2-00 మధురగీతం; 2-10 పు ఎ. వలె 2-40 సమాప్తి

211 3 మీ (1420 కిలోసై)

60 98 మీ (4920 కిలోసై)

సాయంత్రం, 5-30 ఎయిరిస్ 6-00 అం వా 6-05 ప్రాంతీయ శెయిదిగళ్; 6-20 వాతావరణసూచన, స్థానిక ప్రకటనలు వాణిజ్య వార్తలు (ఆంగ్లం), 6-30 కార్యక్రమ వివరణ (తమిళం) 6-35 ఎ. ఆర్ అంబెలు, 7-00 తె వా 7-15 వేణుపు క్లారినెట్; నియమ విద్వాంసులు, 8 55 ప్రస్తుతాంశం, 9-00 అం వా, 9-15 ఇండియా అండ్ ది డ్రామాస్ 9-30 రేడియో సంగీత్ సమ్మేళన్; 10-30 అం వా, 10-35 పు ఎ. వలె; 11-00 సమాప్తి - జనగణమన

మహారాష్ట్రంలోని మొట్టమొదటి సిమెంట్ ఫ్యాక్టరీ ఏవిల్‌మిహాల్‌లో నిర్మించాలని నిర్ణయించారు.

ఆంధ్రలో అదనపుశిస్తు రద్దుకాకపోతే పోరాటాలు తప్పవు: బందర్లు సభలో శ్రీ జోషి ప్రసంగం

బందరు, నవంబరు 2

మధ్యప్రదేశ్, బీహారు, ఉత్తరప్రదేశ్‌లలోవలె ఆంధ్రలో కూడా శ్రీ సంజీవరెడ్డి ప్రభుత్వం అదనపుశిస్తు చట్టాన్ని ఉపసంహరించుకొని తీరాలనీ, లేని పక్షంలో ఆంధ్ర రైతాంగం అందుకు పోరాటం ప్రారంభించి తీరుతుందనీ భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ పి సి. జోషి ఇక్కడ ఇటీవలజరిగిన బహిరంగసభలో ఉద్ఘాటించారు

అదనపుశిస్తుకు వ్యతిరేకంగా రైతాంగంపోరాటానికి దిగినట్లుగానే బంజర్ల పంచాయితీ వ్యవసాయ కార్మికులు కూడా పోరాటానికి దిగుతారనీ, ఇట్టి పోరాటాలకు కమ్యూనిస్టు పార్టీ తన చేయూత నిచ్చి ఆ పోరాటాలు విజయం పొందడానికి కృషి చేస్తుందని శ్రీ జోషి అన్నారు పోరాటాలకు ప్రజాస్వామిక వాదులందరూ సహకరించవలసిందిగా కోరారు.

అక్టోబరు 29 వ తేదీన బందరు పార్కులో జరిగిన ఈ బహిరంగసభకు కృష్ణాజిల్లా కమ్యూనిస్టునాయకులు శ్రీ చంద్ర రామలింగయ్యగారు అధ్యక్షత వహించారు

దేశంలోని ప్రజాస్వామిక వాదు లందరూ, ముఖ్యంగా కమ్యూనిస్టులు, కాంగ్రెస్‌లో గల అభివృద్ధిరక శక్తులు కలిసి, జాతి ప్రయోజనాల రక్షణకు ఐక్యకృషి సాగించవలసి వుందనీ దేశ భవిష్యత్తుకు శ్రీరామ రక్ష అని శ్రీ జోషి అన్నారు

కమ్యూనిస్టులు, కాంగ్రెసులోని ప్రగతిశీలురు కలిసి విశాలమైన దేశప్రయోజనాల కోసం ఐక్యకృషి సాగించాలని నేటి చారిత్రక పరిస్థితులు నిర్దేశిస్తున్నవని, వారి ఐక్యకృషి పైననే దేశభవిష్యత్తు ఆధారపడి వుంటుందని కూడా ఆయన అన్నారు

ప్రజల జీవన స్థితిగతులను బాగుపర్చడానికి అభ్యుదయ కర కాంగ్రెసువాదులతో ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎదిరించడంద్వారా మ్యానిస్టులు కృషి చేయాలని ఈ ద్విముఖ కృషిద్వారా ప్రజల జీవితంమెరుగు పర్చవచ్చునని ఆయన పేర్కొన్నారు.

శ్రీ జోషి భారత దేశ సరిహద్దులపై చైనా జరిపిన దాడిని ప్రస్తావించి ఆ దాడి సందర్భంలో దేశంలోని అన్ని రాజకీయ పక్షాలు అగ్ని పరీక్షకు గురిచేయ బడినవని, ఆ అగ్ని పరీక్షలో అనేక రాజకీ పార్టీల నిజస్వరూపాలు బయట పడినవని, కమ్యూనిస్టు పార్టీ దేశభక్తి, అంతర్జాతీయతా దృష్టి రెండూ శేటతెల్లమైనవని తెలిపారు

ఆయన ఇంకా ఇలా ప్రసంగించారు:

చైనా దాడి

'సంవత్సరం క్రితం భారతీయులు' ఎకతాటిపైనవని రీతిగా, మనదేశ సరిహద్దులపై దాడి జరిగింది ఆ దాడి అనంతరం దేశంలో ఆత్యయిక పరిస్థితి ప్రకటింప బడింది. ఈ సందర్భంలో భారతజాతి బయం, బహిష్కరణలు బయట పడకమే కాక వివిధ రాజకీయ పార్టీల నిజస్వరూపంకూడా వెల్లడైంది. అన్ని పార్టీలకు అన్ని ఎరికల సమయం అది.

మితవాద అభివృద్ధి నిరోధకులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని, కమ్యూనిస్టుపార్టీని తుదముట్టించాలని నానా తంటాలు పడ్డారు కాని, జరిగిందేమిటి? మన దేశాభివృద్ధిని కాంక్షించే ప్రజాస్వామ్యవాదులంతా, నిష్పక్షపాతంగా ఆలోచించి, ఈ అన్ని పరీక్షా సమయంలో పొందిన అనుభవం దృష్ట్యా గుణపాఠాలను సేకరించాం కమ్యూనిస్టుపార్టీ మన ప్రజల ప్రయోజనాలను, కమ్యూనిస్టు ఉద్యమ ఆశయాలను దృఢమయిందు ఉంచుకొని చైనా దురాక్రమణను నిర్భయంగా ఇండింతటం జరిగింది. కమ్యూనిజం పిడి బాదరకాదు న్యాయం కోసం పోరాడే హక్కుపట్టి కార్యాచరణకు మార్గదర్శి మే ఓ తీర్మానం చేసి తదనంతర ఈ తీర్మానంతోనే సరిపెట్టుకోలేదు కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షులు శ్రీ యస్ ఎ డాంగే వివిధ కమ్యూనిస్టు దేశాలకువెళ్ళి అక్కడ పార్టీలకు, ప్రభుత్వాలకు భారతదేశానికి జరిగిన అన్యాయాన్ని గురించి, ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమ ఆశయానికి విరుద్ధంగా చైనా జరిపిన దాడిని గురించి వివరించి ఒప్పించేందుకు కృషిచేశారు. మా ఈ కృషి ఫలితంగా మరియు తమ అనుభవం దృష్ట్యా ప్రారంభంలో తటస్థంగాఉన్న కమ్యూనిస్టుపార్టీలు, సోవియట్ కమ్యూనిస్టు పార్టీతోసహా ఇప్పుడు చైనా తప్పును విమర్శిస్తున్నాయి భారత దేశాన్ని సమర్థిస్తున్నాయి చైనావైఖరి ప్రపంచ శాంతికి అనయా, ఆఫ్రికా దేశాల స్వాతంత్ర్యానికి హానికరమని గుర్తిస్తున్నాయి ఈ విధంగా భారత కమ్యూనిస్టుపార్టీ చిత్తశుద్ధితో, నిష్కర్షగా ఎర్రకోటలో దేశ స్వాతంత్ర్యాన్ని కాపాడటానికి, సమ్ముల్లను తరచుగా విమర్శించేపార్టీలకన్న, నాయకులకన్న కూడా ఎక్కువ మిన్నైన కృషిచేసింది

దేశభక్తి కమ్యూనిజమూ విరుద్ధాంశాలుకాదు

కొందరు దేశభక్తికి కమ్యూనిజాన్ని పోటీ పెట్టి వాదిస్తున్నారు ఇది శుద్ధతప్పు సమకాలీన ప్రపంచంలోజరిగిన దేశభక్తికి కమ్యూనిజానికి వైరుధ్యంలేదు అనడమనే భారత కమ్యూనిస్టు పార్టీ చైనా దురాక్రమణను ఖండించడం జరిగింది నిష్కర్ష పర్చిన్నటంతో భారతదేశ స్వాతంత్ర్య రక్షణకు పనచేసం వెలువడుచున్న నిజమైన మిత్రులెవరో, దొంగమిత్రులెవరో బయటపడ్డారు భారతప్రభుత్వం ఆయుధ సహాయం నిమిత్తం అమెరికాకు, బ్రిటనుకు అనేక రాయబారాలు పంపింది, కాని, అమెరికా ఇంగ్లండులు మనకిస్తామన్న ఆయుధ సహాయం నామమాత్రం, చైనా బలపడ కలిగిన అవమాన ఉపయోగించుకొని ఈ రెండు సామ్రాజ్యవాద దేశాలు మన సార్వభౌమాధికారాన్ని హరించాలని చూచాయి కాశ్మీర్‌లో జరుగుతోనని ఒత్తిడి తెచ్చాయి సైనిక వైమానిక కేంద్రాలమీద పెత్తనంకావాలని కోరాయి ఇలా అమెరికా ఇంగ్లాండుల నిజస్వరూపాలు బయటపడినవి

భారత ప్రజాభిప్రాయానికి అనుగుణంగా ప్రధాన మంత్రి నెహ్రూ తన దుష్టపరతంత్రను తిరస్కరించారు నిష్కర్ష వర్తితో స్వాతంత్ర్య ప్రతిపత్తిని మనఅధికారాన్నికాపాడాలని సామ్రాజ్యవాద దేశాలు మొండి చెయ్యిచూపిన తరువాత భారత ప్రభుత్వం ఆయుధ సహాయానికి సోవియట్ యూనియన్‌కు ఇతర సోషలిస్టు దేశాలకు వెళ్లింది.

మన ప్రభుత్వం కోరిన అన్నిరకాల ఆయుధాలు ఎట్టిషరతులు లేకుండా ఇవ్వడానికి సోవియట్ ప్రభుత్వం అంగీకరించింది. అంతేగాక అమెరికా ఇంగ్లాండు ఏఆయుధాలనయితే మన దేశానికి ఇవ్వడానికి తిరస్కరించాయో అట్టి కీలక ఆయుధాలనన్నిటిని సోవియట్ మనకు ఇచ్చుటకు అంగీకరించింది. ఎంత ఘనమైన సహాయమో చూడండి:

మిగ్ ఫ్యాక్టరీలు జేపీటాకులు మిసైలీలు వివిధ రకాల ఆటోమేటిక్ ఆయుధాలు సోవియట్ రాజ్యాలనుంచి మనకు వస్తాయి. ఈ ఆధునాతన ఆయుధాలతో నేడు మనం ఏ శత్రు దాడినైనా తిప్పికొట్టటానికి తగు బలాన్ని కలిగియున్నాం

దాన్నుండి మనం నేర్చుకోవలసింది ఏమిటి? భారతదేశానికి ఆయుధ వచ్చినప్పుడు సకాలంలో తగు విధంగా చిత్తశుద్ధితో సహాయపడింది కమ్యూనిస్టవ్యతిరేక అమెరికా ఇంగ్లండులుకాదు కమ్యూనిస్టు రాజ్యాలైన సోవియట్‌యూనియన్ జెకోస్లావేకియా వగైరా దేశాలుమన నిజమిత్రులని ఋజువైంది

ఆపత్సమయంలో స్వదేశీ అభివృద్ధి నిరోధకుల దాడి

దేశం వెలుపలనుండి మనమీద దాడి జరిగినప్పుడు దేశంలోపల ఉన్న మితవాద అభివృద్ధి నిరోధకులు స్వతంత్ర, జనసంఘ, ప్రజాసోషలిస్టులు వగైరాలు బాలాసాహెబ్ దేశాయి వగైరాలు వ్యవహరించారు ఈ ఆపదలో ప్రభుత్వ మూలవిధానాలమీద దాడి మొదలుపెట్టారు. చివరకు నెహ్రూగారికే ఎసరు పెట్టాలని చూచారు ఇదీ వారి దేశభక్తి

కాంగ్రెసులోపలవున్న అభివృద్ధినిరోధకులే కాకుండా లోపల ఉన్న అభివృద్ధి నిరోధకులు మురార్జీ, పాటిల్ వగైరాలు వినాశకరపరిస్థితులను ఉపయోగించుకొని నెహ్రూ ఆసన రిస్తున్న తటస్థ విదేశాంగ విధానాన్ని, ప్రణాళికా బద్ధ ఆర్థిక విధానాన్ని కాదుచూడుచేసి తామే పెత్తనం చేయాలని చూశారు. సామ్రాజ్యవాదులతో లాలూచీకి సిద్ధపడ్డారు, కాని చైతన్యవంతులయిన భారత ప్రజలు, కమ్యూనిస్టుపార్టీ వారి కుట్రలను భగ్నపరచారు. దేశంలో గల ప్రజాస్వామిక శక్తుల తోడ్పాటుతో ప్రభుత్వం లోపల ప్రధాన మంత్రి కూడా నిలదొక్కుకొని ఈ మితవాద అభివృద్ధి నిరోధకుల ఆటలను అరికట్టగలిగేరు

కామరాజు పథకం

ఇంతలోనేకామరాజు పథకం వచ్చింది. దీని ద్వారా రామరాజ్యం వస్తుందనే భ్రమలు మనకుండనవసరంలేదు, కాని ఈ పథకంవలన కొన్ని తాత్కాలిక సత్ఫలితాలు కలిగాయి చాలా కాలంనుండి మనం ఎదురుచూస్తున్న పాటిల్, మురార్జీదేశాయిలు ప్రభుత్వంనుండి నిష్క్రమించారు ప్రజలంతా హర్షిస్తున్నారు ఇంకా మిగిలిఉన్న ప్రజావ్యతిరేక మంత్రులను యిలాగే గెంటివేయాలని కోరుతున్నారు, అందుకు సహృదయులైన కాంగ్రెసు వాదులు పూనుకుంటే ప్రజాస్వీకరించేందుకు పూర్తిగా ఉంటుంది. పాటిల్, దేశాయి ప్రభుత్వంనుండి పోవాలిఅని కమ్యూనిస్టుపార్టీ ప్రజలు ఆందోళన చేశారు అసలు సైహూ ప్రభుత్వం పోవాలని ఆ ప్రభుత్వం మూలవిధానాలు మారాలని మితవాదులు ప్రయత్నించారు. కాని జరిగిందేమిటి? మితవాదులు విశాలచెందారు. కమ్యూనిస్టుపార్టీ ప్రజలు కోరిన విధంగా పాటిల్ మురార్జీదేశాయులు పోవటం జరిగింది ఇది ఒక విధంగా భారత ప్రజాస్వామిక ఉద్యమానికి మనమైన విజయం.

ఈ నిష్కర్ష ఎర్రకోటలో ప్రజలు కలిగిన మరొక కీడు, కాంగ్రెసు ప్రజ్ఞాన ప్రజా వ్యతిరేక ఎన్నుల విధానం

మహావిజ్ఞాపనోద్యమం

కమ్యూనిస్టుపార్టీ ఈ ఎన్నుల విధానాన్ని తిప్పికొట్టడానికి సామాన్యప్రజల జీవనపరిస్థితుల దాసుపర్చటానికి దేశవ్యాపితంగా మహావిజ్ఞాపనోద్యమాన్ని నడిపింది కోటి 20 లక్షలు సంతకాలు సేకరించింది లక్షమంది ప్రజలను ఢిల్లీకి సమీకరించింది

నెవ్రెంబరు 18 న ఢిల్లీ అంతా ఎత్తాలతో ఎదుపెక్కింది మొత్తం సంసదంతా మూగ సముద్రంగా మారింది ఈ మహోద్యమం ఎలితంగా ప్రభుత్వం లొంగివచ్చింది. నిర్బంధపాదపు ఎదకం పోయింది. బంగారు కంచెలు అర్థరూపే ప్రహసనాన్నులు జరిగాయి మనదేశ చరిత్రలోనే ఈ ఉద్యమం అపూర్వమైంది ఈ సాధించిన విజయాలతో ఎరిసిపోకుండా ఈ విజయం ద్వారా మనం పొందిన అత్మవిశ్వాసాన్ని ఎరుకపరించుకొని ప్రజల ఆర్థిక కోర్కెలు సాధనను మరింత పట్టుదలతో పోరాటాలు నడపాలి ఈ మహోద్యమందేశంలో ఉత్సాహమైన చారిత్రక పరిస్థితికి ప్రతిబింబం, ప్రభుత్వ ఎన్నుల విధానాలలో బాధపడుతున్న సామాన్య ప్రజల పోరాట చైతన్యానికి తార్కాణం దాచబడుతున్న ప్రజలంతా కలసి ఐక్యంగా పోరాడితే ఈ ప్రభుత్వ ప్రజావ్యతిరేక ఎన్నుల విధానాన్ని మార్చగలం

ఆంతకు ముంచి మంత్రులు బదిలీ చూర్చగలం ఈ మహా విజ్ఞాపనోద్యమ అనంతరం ఆంధ్రప్రదేశ్‌లో మిశ్రా ప్రభుత్వం భూమి సర్దాన్ని రద్దుచేసింది బీహార్ ప్రభుత్వంకూడా అలాగే చేసింది ఉత్తరప్రదేశ్‌లో అదేపని ప్రభుత్వం దీన్నిరద్దుచేసే విషయం ఆలోచిస్తోన్నది ఆంధ్రలో సంజీవరెడ్డి ప్రభుత్వం అదనపు శిస్తుపట్టాన్ని ఉపసంహరించుకొని తిరాలి లేకపోతే ఆంధ్ర రైతాంగం ఎదిరించి పోరాడాలి రైతాంగానికి పశ్చిమబంగలోజరిగిన పోరాటం ఆంధ్రదేశంలో ఎందుకు జరగదు? నేటి ఎన్నులవిధానం మారాలి ప్రజల పోరాటం, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక దాని తరువాత ఒకటి తిరోగమించడం నేటికాల ప్రధాన ఈప్రధానానికి ఎదురే ముఖ్యం కొట్టుకుపోతారు పారిశ్రామిక ప్రాంతాలలో కార్మిక వర్గం ఆదనపు కరువు భత్యానికి, జీతాల పెంపుదలకు తప్పనిసరిగా కార్యాచరణకు పూనుకుంటుంది రాష్ట్రాల్లో రైతాంగం అదనపు శిస్తుకు వ్యతిరేకంగా పోరాటానికి దిగుతారు వివసాయ కార్మికులు బంజర్ల ఎందుకోసం పోరాటాలు తమ్ముతోనే కమ్యూనిస్టుపార్టీ తన శక్తికొద్దీ ధారపోసి ఈ పోరాటాలన్ని జయప్రద అవటానికి కృషి చేస్తుంది ఇదుగు ఇతర ప్రజాస్వామిక వాదులనూ ఎంతగా రావలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాను అంటూ శ్రీ జోషి తమ ప్రసంగం ముగించారు

దేశంలో క్రైస్తవ మిషనరీల కార్యకలాపాలను బీహార్ రాష్ట్ర అర్థ సమ్మేళన నిరసించింది

ఆర్. టి. సి. పనివారి ఇంటిఅద్దె సమస్య

కార్మికులకు అనుకూలంగా ప్రభుత్వ ఉత్తరువు

హైద్రాబాద్, నవంబరు 1

రోడ్‌ట్రాన్సుపోర్టు కార్మికులకు ఇచ్చిన ఇంటిఅద్దె అలవెన్సును తిరిగి వసూలు చేయడం సమర్థనీయం కాదని పారిశ్రామిక ట్రిబ్యూనల్ తీర్పు ఇచ్చింది కార్మికులకు ఈ ఎదుపాయానికి హక్కుపున్నది.

ఆర్ టి సి కార్మికులకు యజమానులకు మధ్య ఏర్పడిన పారిశ్రామిక వివాదం నెం. 10 — 1963 పై డా నియాదత్ అలీఖాన్‌పై ఈ విధంగా తీర్పు ఇచ్చారు. ఎంప్లాయీస్ యూనియన్ తరపున శ్రీ అంజయ్య స్టాఫ్ అండ్ వర్కర్సు యూనియన్ తరపున శ్రీ వెంకటనారాయణ, కార్పొరేషన్ తరపున శ్రీ పి ఆర్ రామచంద్రరావుగారలు హాజరు అయ్యారు.

'జీతంలో పదవవంతు గాని, కార్మికులకు ఇచ్చే క్వార్టర్సు రుసలో 5% శాతం గాని ఏది తక్కువగావుంటే దానిని ఇంటిఅద్దెగా ఏర్పాటు చేస్తాం ఈ విధంగా ఇచ్చే ఇంటి అద్దెను ఇంటిఅద్దె అలవెన్సునుండి సర్దుబాటు చేస్తాం. ఇంటిఅద్దె, ఇంటిఅద్దె అలవెన్సు కన్నా ఎక్కువగా వున్నట్లయితే కార్మికుడు ఆ అదనపు సొమ్ము చెల్లించాలి; ఇంటిఅద్దె తక్కువగా వుంటే, అదనంగావున్న అలవెన్సు కార్మికులకు ఇండ్లు ఇస్తారు కాబట్టి రద్దయిపోతుంది."

ట్రిబ్యునల్ తమ తీర్పులో ఇలా అన్నారు 'ఆర్. టి సి రోడ్డువారి ఈ ఆర్డరుకు ఎక్కువ ప్రాముఖ్యత ఇచ్చారు ఈ ఆర్డరు ననుసరించి, అటువైపు ఆర్ టి సి. ఉత్తరువులను నవాలు చేశారు. క్వార్టరుకు ఇచ్చినవారికి ఇంటి అద్దె అలవెన్సుయిచ్చే అవసరంలేదని, జీతంలో 10 వ వంతుగాని, ఫ్యాక్టరీల విలువలో 5 శాతంగాని, ఏ